సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు | నంద్యాల
శుక్రవారం | 28 మార్చి 2025 | పేజీలు 8





### ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా

# పేదలకు అండగా ఉంటున్నాం

- 17 మందికి రూ.13.44 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి టీజీ భరత్



చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర మంత్రి టీజీ.భరత్

**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పేదలను ఆదుకుంటున్నామని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. కర్నూలు నగరం లోని ఆయన కార్యాలయంలో 17 మందికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన మిగతా 2లో

### మల్లన్న క్షేత్రం

# భక్తజన సంద్రం


- కన్నడ భక్తులతో కిటకిటలాడుతున్న శ్రీగిరి
- నల్లమలలో పాదయాత్రగా తరలివస్తున్న కన్నడిగులు
- నిండిపోయిన ఆలయ క్యూలైన్లు
- భక్తులకు అలంకార దర్శనానికి మాత్రమే అనుమతి



శ్రీశైల క్షేత్రం భక్తజన సంద్రమైన దృశ్యం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రం భక్తజన సంద్రంగా మారింది. క్షేత్రంలో ఏవైపు చూసి నా కన్నడ భక్తులతో కిటకిట లాడుతుంది. మల్లయ్యను కీర్తిస్తూ డప్పు వాయిద్యాలతో, యువకులు రంగులు చల్లుకుంటూ,భజనలు, ప్రత్యేక పూజలు చేస్తున్నారు. నల్లమల అటవీ ప్రాంతంలో పాదయాత్రగా వేలాది మంది కన్నడ భక్తులు శ్రీగిరి చేరుకుంటున్నారు. మిగతా 2లో




**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ద్వాదశ జోత్యిర్లింగ క్షేత్రం,అష్టాదశశక్తి పీఠం కలసి వెలిసిన శ్రీశైల క్షేత్రంలో ఉగాది మహెూత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఐదు రోజులు పాటు జరిగే ఉత్సవాలకు గురువారం శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి అంకురార్పణ చేశారు. వేడుకల్లో పాల్గొనేందుకు కన్నడ,మహారాష్ట్ర భక్తులు లక్షలాదిగా తరలి వస్తున్నారు. మొదటి రోజు శ్రీశైల భ్రామరి మహాలక్ష్మి అలంకారంలో మిగతా 2లో





- శాస్త్రోక్తంగా ప్రారంభమైన ఉగాది మహెూత్సవాలు
- ఐదు రోజుల పాటు వైభవంగా జరుగనున్న వేడుకలు
- మహాలక్ష్మీ అలంకారంలో శ్రీశైల భ్రామరీ
- భృంగివాహనంపై దర్శనమిచ్చిన స్వామిఅమ్మవార్లు

# శ్రీగిరి..ఉత్సవ భేరి



### జడ్పీ కో ఆప్టెడ్ సభ్యునిగా

# మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్

- ఏకగ్రీవంగా పూర్తి అయిన ఎన్నిక
- వైసీపీకి దక్కిన పదవి.. దూరంగా తెదేపా



కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా

**కర్నూలు, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ సభ్యునిగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. ఆయన వైకాపా నుండి ఎంపికయ్యారు. జిల్లా పరిషత్‌లో మెజారిటీ సభ్యుల సంఖ్య వైసీపీకే ఉండడంతో ఈ ఎన్నికకు తెదేపా దూరంగా ఉంది. కో అప్షన్ సభ్యుడి ఎన్నికకు గురువారం నోటిఫికేషన్ జారీ చేసి, నామినేషన్‌లు స్వీకరించారు. ఎన్నికల అధికారిగా జిల్లా కలెక్టర్ రంజిత్ బాషవున్నారు. జిల్లా పరిషత్ సీఈఓ ఛాంబర్ లో జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నికకి నామినేషన్లు పిలువగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ఒక్కరే నామినేషన్ వేశారు. మిగతా 2లో



మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్

### మున్సిపల్ ఒప్పంద కార్మికులు..

# ప్రైవేటు సేవలు




నంద్యాల మున్సిపల్ కార్యాలయం

7లో



మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి వినియోగిస్తున్న వాహనం

- అధికారులు తిరిగే వాహనాలు ఒకటైతే.. మరొక వాహనాలకు బిల్లులు..
- ప్రభుత్వ ఖజానాకు భారీగా గండి
- అద్దె వాహనాలకు మున్సిపాలిటీ ఇంధన వినియోగం
- అత్త సొమ్ము అల్లుడు దానం..విలాసవంతానికి అలవాటు పడి..



మున్సిపల్ ఇంజనీర్ వినియోగిస్తున్న వాహనం



మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా వినియోగిస్తున్న వాహనం



అసిస్టెంట్ కమిషనర్ వెంకటదాసు వినియోగిస్తున్న వాహనం

# లాడ్జిలకు అనుమతి లేకుంటే సీజ్ చేస్తాం

- ఇళ్లలో హెూంస్టేలుగా నిర్వహిస్తే చర్యలు తప్పవు
- లాడ్జిల్లో కారు పార్కింగ్ లేదు..
- ప్రభుత్వ ఆదాయానికి గండిపడితే అభివృద్ధికి ఆటంకం
- కుడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు



లాడ్జిలను పరిశీలిస్తున్న కూడా ఛైర్మన్

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో అనుమతులు లేకుండా చాలా లాడ్జిలు ఉన్నాయని అనుమతులు తీసుకోకపోతే సీజ్ చేస్తామని కూడా ఛైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఆయన మంత్రాలయంలో అనుమతులు లేకుండా నిర్మించిన లాడ్జిలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ, మంత్రాలయంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న సుమారు మిగతా 2లో

# మల్లన్న క్షేత్రం భక్తజన సంద్రం

(మొదటి పేజీ తరువాయి)

**భ్రమరాంబాదేవికి పుట్టింటి సారె :** శ్రీశైల మహాక్షేత్రంలో కన్నడ భక్తుల సందడి నెలకొంది. వందలాది కిలోమీటర్ల నుంచి పాదయాత్ర చేసుకుంటూ శ్రీశైలంలో జరిగే ఉగాది మహోత్సవాలను తిలకించేందుకు తండోపతండాలుగా తర లివస్తున్నారు.తమ ఇంటి ఆడపడుచు అయిన భ్రమరాంబాదేవికి పుట్టింటి సారె (పసుపు, గాజులు,కుంకుమ,తమ పొలాలలో పండిన పంట) తీసుకుని శ్రీగిరి చేరుకుంటున్నారు. అంతేకాకుండా మల్లికార్జున స్వామి స్వరూపంగా భావించే పల్లకీని మోసుకుంటూ శివనామస్మరణతో మల్లన్న చెంతకు చేరుకుంటున్నారు.వేకువ జామునే పుణ్యస్నానాలు ఆచరించిన భక్తులు మల్లన్న దర్శనానికి బారులు తీరారు.భక్తుల రద్దీతో ఆలయ ఉచిత,రూ.200, రూ.500 క్యూలైన్లు నిండిపోయాయి.భక్తులందరికీ సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు అలం కార దర్శనానికి మాత్రమే అనుమతిస్తున్నారు. క్యూలైన్లో, కంపార్ట్మెంట్లలో వేచి ఉన్న భక్తుల కు మంచినీరు,అల్పాహారం, అందజేస్తున్నారు.వృద్ధులు, మహిళలు,చంటిపిల్లల తల్లులు సైతం నల్లమల అటవీ ప్రాంతంలో పాదయాత్రగా తరలివస్తున్నారు. కన్నడ భక్తుల పాద యాత్రతో నల్లమల కొండల్లో శివనామస్మరణ మారుమోగుతుంది.పాదయాత్ర భక్తులకు దేవస్థానం విస్తృత సౌక ర్యాలు కల్పిస్తుంది.భక్తుల రద్దీతో శ్రీశైలక్షేత్ర పురవీధులన్నీ కిటకిట లాడుతున్నాయి.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా పేదలకు అండగా ఉంటున్నాం

(మొదటి పేజీ తరువాయి)

చెక్కులను ఆయన అందజేశారు. మల్లెపూరి వీర నారాయణకు రూ. 27493, నాటువ వీరాంజనేయులుకు రూ.75,000, ఉమావతి అనే మహిళ కూతురికి రూ.71,922, ఇండ్ల వెంకటరామయ్యకు రూ.32,324, నాగరకట్ట అబీదా బీకి రూ.81,000, వడ్ల యశోదకు రూ. 48,000, వి. ప్రసాద్‌కు రూ.23,420, ఏ.శోభారాణికి రూ.1,22,403, యం. హారిక రెడ్డికి రూ.52,833, షేక్ సుఫియాన్‌కి రూ.21,316, మరాఠి షిండే శ్రీనివాస రావుకి రూ.30,000, కనీజ్ ఫాతీమాకి రూ.1,27,786, పింజరి బషీర్ అహ్మద్‌కి రూ. 50,933, నారా లీలావతికి రూ.2,30,000, అడ్డేకుల శాంతారాజుకి రూ.29,162, జూటూరు పరమేశ్వరప్పకి రూ.1,20,583, పి. వెంకట సుబ్బయ్యకి రూ. 2,00,000ల చెక్కులను మంత్రి టీజీ భరత్ బాధితులకు అందజేశారు. మొత్తం రూ.13,44,175ల చెక్కులు అందించినట్లు వివరాలు తెలిపారు. ఆపద సమయంలో నియోజకవర్గ ప్రజలను ఆదుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మంత్రి టీజీ భరత్ కృతజ్ఞతలు తెలిపారు. చెక్కులు అందుకున్న వారు సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి టీజీ భరత్ ల మేలు మరిచిపోలేమని సంతోషం వ్యక్తం చేశారు.

## జడ్పి కో ఆప్టెడ్ సభ్యునిగా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్

(మొదటి పేజీ తరువాయి)

ఈ సందర్భంగా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి మరియు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్ని కల కమిషన్ ఆదేశాల మేరకు షెడ్యూల్ ప్రకారం జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ ఎన్నుకోవడానికి నోటిఫికేషన్ ఇచ్చామన్నారు. అందులో భాగంగా ఈరోజు ఉదయం 10 గంటల లోపు నామినేషన్లు తీసుకోవాల్సి ఉందన్నారు. 10 గంటల లోపు కేవలం 1 నామినేషన్ మాత్రమే వచ్చిందన్నారు. సంబంధిత నామినేషన్ ను పరిశీలించి సక్రమంగా ఉందని నిర్ధారించాక, పోటీ ఏమి లేనందున జిల్లా ప్రజా పరిషత్ కో ఆప్టెడ్ మెంబర్ గా మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్ ను ఏకగ్రీవంగా ఎంపిక అయినట్లు ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, కలెక్టర్ మదర్ఖాన్ ఇలియాజ్ ఖాన్‌కి డిక్లరేషన్ ఫామ్ అందచేసి ప్రమాణ స్వీకారం చేయించారు.కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని రైతు ఆత్మహత్య



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కోడుమూరు మండలంలోని గోరంట్ల గ్రామానికి చెందిన రైతు చెరకులపాటి ఈశ్వరయ్య (40) గురువారం చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడని కృష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున తెలిపారు.గోరంట్ల గ్రామానికి సమీప గ్రామమైన మన్నెకుంటలో మృతునికి పొలం ఉందని ఆయన తెలిపారు.మన్నెకుంట గ్రామానికి వెళ్లి అక్కడి మొక్కజొన్న పంటను చూసి వస్తానని చెప్పి రాకపోవడంతో కుటుంబ సభ్యులు అనుమానించారన్నారు.వ్యవసాయానికి గాను రూ.10 లక్షలకు పైగా అప్పులు చేసి దిగుబడి వచ్చే సూచనలు లేకపోవడంతో పొలం వద్ద ఉన్న కానుగ చెట్టుకు ఉరి వేసుకొని చెరుకులపాటి ఈశ్వరయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.మృతుని తల్లి చెరుకులపాటి లక్ష్మీదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పెట్రోల్ పోసుకొని వ్యక్తి ఆత్మహత్య

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :**

నగరంలోని అశోక్‌నగర్‌లో నివాసముంటున్న మోహన్(56)అన వ్యక్తి పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన నగరంలో గురువారం చోటు చేసుకుంది. 2వ పట్టణ పోలీసులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. అశోక్ నగర్‌లో నివాసముంటున్న మోహన్ వృత్తిరీత్య గౌండా పని చేసి జీవనం సాగిస్తుండేవాడు తాగుడుకు బానిసై కుటుంబ సభ్యులను పట్టించుకోకపోవడంతో భార్య రత్నమ్మ ఈ నెల 25న మంగళవారం ఉదయం కుటుంబాన్ని పట్టించుకోకుండ తాగుడుకు బానిసైతే ఎలా జీవనం సాగించాలని మోహన్‌ను నిలదీసింది. దీంతో కోపోద్రేకుడైన మోహన్ పెట్రోల్ తెచ్చుకుని ఒంటిపై పోసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే స్థానికులు, కుటుంబ సభ్యులు గమనించి మంటలు ఆర్పి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ కోలుకోలేక గురువారం మృతిచెందాడు. మృతుడికి నలుగురు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య రత్నమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని సిఐ నాగరాజు రావు తెలిపారు.

# శ్రీగిరి..ఉత్సవ భేరి

(మొదటి పేజీ తరువాయి)



దర్శనమివ్వగా, భ్రమరాంబా సమేత మల్లి కార్జున స్వామి అమ్మవార్లు భృంగివాహనం పై భక్తులను అనుగ్రహించారు.ఉత్సవాల ప్రారంభం సందర్భంగా దేవస్థాన కార్యనిర్వ హణాధికారిఎం.శ్రీనివాసరావు దంపతులు, స్థానాచార్యులు,అర్చకులు, వేదపండితులు, అధికారులు సంప్రదాయ బద్ధంగా ఆలయ ప్రాంగణంలోని స్వామివార్ల యాగ శాల ప్రవేశం చేశారు.అనంతరం వేదపండితులు చతుర్వేదపారాయణలు చేసి వేదస్వస్తి నిర్వ హించారు.అలాగే స్థానాచార్యులు లోకక్షేమా న్ని కాంక్షిస్తూ ఉత్సవ సంకల్పాన్ని పఠించా రు.ఉత్సవాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతి పూజ జరిపించారు. అనంత రం చండీశ్వరునికి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి అధికారులు,అర్చకులు కంకణా లను ధరించారు.రుత్వికు లకు దీక్షా వస్త్రా లను అందజేశారు. అలాగే అఖండ దీపస్థా పన, వాస్తుపూజ,వాస్తుహోమం నిర్వహిం చారు.కలశస్థాపన, పంచావరణార్చనలు, జపానుష్ఠానాలు నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో విశేష కుంకుమార్చనలు, నవా వరణార్చనల పూజలు జరిపించారు. అనం తరం ఉగాది మహోత్సవాలకు అంకురా ర్పణ చేశారు.

**మహాలక్ష్మి అలంకారంలో భ్రామరి :** ఉగాది మహోత్సవాల్లో భాగంగా మొదటిరోజు శ్రీశైల భ్రమరాంబాదేవి మహాలక్ష్మి అలంకా రంలో భక్తులకు దర్శనమిచ్చారు.మహాలక్ష్మి అలంకారం లోని అమ్మవారికి అలంకార మండపంలో ఉభయ దేవాలయాల ప్రధా నార్చకులు ప్రత్యేక పూజాహారతులిచ్చారు. చతుర్భుజాలు కలిగిన ఈ దేవిపై రెండు చేతులలో పద్మాలను, కింది చేతులలో కుడి వైపున అభయహస్తం,ఎడమవైపున వరము ద్రతో దర్శనం ఇచ్చారు. మహాలక్ష్మి స్వరూ పాన్ని దర్శించడం వలన శత్రుబాధలు నివారించబడి,సకల శుభాలు కలుగుతాయని భక్తుల నమ్మకం.

**భృంగివాహనంపై మల్లన్న విహారం.. :** ఉగాది మహోత్సవాల్లో భాగంగా శ్రీభ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి అమ్మవార్లకు భృంగివాహనసేవ నిర్వహించారు. స్వామి అమ్మవార్ల ఉత్సవ మూర్తులను భృంగివాహ నంపై ఉంచి అలంకార మండపంలో పూజ లు నిర్వహించారు. భృంగివాహనాధీశులైన శ్రీస్వామి అమ్మవార్లను దర్శించడం వలన పనులలో ఏకాగ్రత లభిస్తుందని, పాపాలను హరించబడుతాయని భక్తుల విశ్వాసం. అనంతరం ప్రత్యేక అలంకీకృతంలైన అమ్మ వారికి,వాహనాధీశులైనస్వామిఅ మ్మవార్లకు పురవీధుల్లో గ్రామోత్సవం నిర్వహించారు. శంఖం,డమరకం,జేగంట, కొమ్ముకొమ్ము వాయి ద్యం,కోలాటం, చెక్కభజన,జానపద,పగటి వేషాల ప్రదర్శన,తప్పెట చిందు,కర్ణాటక జాంజ్,డోలు విన్యాసాలు,వీరగాసీ, జానప దడోలు,నందికోలు, కం చుడోలు మొదలైన కార్యక్రమాలు గ్రామోత్సవానికి మరింత వన్నె తెచ్చాయి.స్వామి అమ్మవార్లను భక్తులు కన్నులారా దర్శించి కర్పూర నీరాజనాలు సమర్పించారు.ఈకార్యక్రమంలో దేవస్థానం అధికారులు,అర్చక స్వాములు భక్తులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్వహిస్తున్న వివిధ సాంస్కృతిక కార్యక్ర మాలు భక్తులను ఎంతగానో అలరిస్తున్నా



యి.ఉభయ దేవాలయ గోపురాలు,పరిస రాలను వివిధ రకాల పూలతో సుందరంగా అలంకరించారు.అలాగే విద్యుదీకరణ కూడా భక్తులను ఆకట్టుకుంటుంది.

**కన్నడిగులతో కిక్కిరిసిన శ్రీశైలం :** కన్నడ భక్తులతో శ్రీగిరి క్షేత్రంకిటకిటలాడు తోంది. ఉత్సవాలను పురస్కరించుకుని కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు చెందిన లక్షలాది మంది భక్తులు శ్రీగిరి చేరుకుంటున్నారు. మహోత్సవాలను కనులారా తిలకించి తన ఇంటి ఆడపడుచు అయిన శ్రీభ్రమరాంబా దేవి అమ్మవారిని,మల్లికార్జున స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరుతున్నారు.క్యూలైన్లో వేచి ఉన్న భక్తులకు ఎటువంటిఇబ్బందులు లేకుండా తాగునీరు, అల్పాహారం నిరంతరం పంపిణీ చేస్తున్నా రు.భక్తులందరికీ అలంకార దర్శనం మాత్ర మే కల్పిస్తున్నారు.క్షేత్రంలో పలుచోట్ల కన్న డ భక్తులు తమతో పాటు తెచ్చుకున్న పల్లకీ కి ప్రత్యేక పూజలు,భజనలు,తప్పెట వాయి ద్యాల మధ్య రంగులు చల్లుకుంటు చిందు లు వేస్తూ మల్లన్నను కీర్తిస్తున్నారు.క్షేత్రం మొత్తం కన్నడ భక్తమయమైంది.

**శ్రీశైలంలో నేడు.. :** ఉగాది మహోత్సవాల్లో భాగంగా రెండవ రోజు శుక్రవారం భ్రమ రాంబాదేవికి మహాదుర్గ అలంకారం, భ్రమ రాంబా సమేత మల్లికార్జున స్వామి అమ్మవా ర్లకు కైలాస వాహన సేవ నిర్వహించను న్నారు.అనంతరం గ్రామోత్సవం చేపడుతారు.

# లాడ్జిలకు అనుమతి లేకుంటే సీజ్ చేస్తాం

(మొదటి పేజీ తరువాయి)

44లాడ్జిలు తమ దృష్టికి వచ్చాయని తెలిపారు. అందులో 11లాడ్జిల వారు అప్పటికప్పుడే అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు అనుమతులు తీసుకొని లాడ్జిలు నిర్వహించి భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ, తమ వ్యాపారాలు నడుపుకోవచ్చన్నా రు. మరీ ముఖ్యంగా లాడ్జిల మధ్యలో ఏలాంటి గ్యాప్ లేకుండా నిర్మా ణాలు చేపట్టారని అగ్నిప్రమాదం జరిగితే ప్రాణహని అధికంగా జరిగే అవకాశం ఉందన్నారు. కనీసం కారు పార్కింగ్ చే సుకోవడానికి వసతులు లేవన్నారు. మంత్రాలయంలో అనుమతులు లేకుండా చాలా లాడ్జిలు నిర్వహిస్తున్నారని, వారంద రూ కూడా అనుమతులు తీసుకొని తమ వ్యాపారాలను చేసుకోవాల న్నారు. గత ప్రభుత్వ హయాంలో ఏలాంటి పర్మిషన్లు తీసుకోకుండా లాడ్జీలు నిర్వహించా రని, అప్పట్లో ఎవరు బాధ్యతాయుతంగా పనిచేయకపోవడంతో నిర్ల క్ష్యంగా వ్యవహరించారన్నారు. ఈ కూట మి ప్రభుత్వ హయాంలో అనుమతులు లేకుండా నిర్వహిస్తే చర్యలు తప్పవన్నారు. అందరూ అనుమతులు తీసుకొని ప్రభుత్వానికి రుసుం చెల్లిస్తే ప్రభుత్వం అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అనుమతులు తీసుకో క రుసుంలు చెల్లించకపోతే ప్రభుత్వానికి గండి పడుతుందని, అభి వృద్ధికి కూడ ఆటంకం ఏర్పడుతుందని తెలిపారు. ఎవరైతే అనుమ తులు తీసుకోలేని లాడ్జి యజమానులకు నోటీసులు ఇవ్వడం జరిగిం దన్నారు.ఉగాది, రంజాన్ పండుగల తరువాత అనాథరైజ్‌డుగా లాడ్జిలు నిర్వహించే యజమానులకు, ప్రభుత్వ అధికారులకు అంద రిని కలిపి సమావేశం ఏర్పాటు చేస్తామన్నారు. 10రోజులైన తరు వాత అనుమతులు తీసుకోక నిర్లక్ష్యం చేస్తే ఆ లాడ్జిలకు కరెంట్ కట్ చేసి నీటి సరఫరా నిలిపేసి లాడ్జిలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. ఇళ్ల కోసం అమనుతులు తీసుకొని హోంస్టేలా పేరుతో లాడ్జిలు నిర్వహిస్తే అట్టువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. మేము ఎవ్వరికి ఇబ్బందులు పెట్టాలనే ఉద్దేశ్యం కాదు. ప్రతి ఒక్కరు అనుమతులు తీసుకొని తమ వ్యాపారాలను సక్రమంగా నడుపుకో వాలనే ఉద్దేశ్యమన్నారు.ప్లానింగ్ అధికారి విజయభాస్కర్, డిఈ గోపాల కృష్ణ, ఈఓ నాగరాజు, ఎస్.ఐ శివాంజల్, టీడీపీ నాయకు లు వరదరాజులు, వెంకటేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థి రంజిత్ కుమార్ ఆకస్మిక మృతి



రంజిత్ కుమార్ (ఫైల్‌ఫోటో)

**తుగ్గలి, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న విద్యార్థి రంజిత్ కుమార్ గురువారం ఆకస్మికంగా మృతిచెం దాడు. బుధవారం కడుపునొప్పి అని తల్లి దండ్రులకు తెలపడంతో వారు పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స కోసం తీసుకె ళ్లారు. అయితే చికిత్స పొందుతూ ఆసుప్రతిలో మృతిచెందాడు. దీంతో పాఠశాల ప్రధానోపాధ్యాయు లు బాబురావు, వ్యాయామ ఉపాధ్యాయులు చందు నాయక్, ఉపా ధ్యాయులు,విద్యార్థులు విద్యార్థి రంజిత్ కుమార్ మృతదేహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యా యులు రూ.10వేలు ఆర్థిక సహాయం తల్లిదండ్రులకు అందచేశారు.

## మహిళ అదృశ్యం



అనిత(ఫైల్‌ఫోటో)

**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ :** పంచలింగాలలో నివాసముంటున్న అనిత అనే మహిళ ఇంట్లో చెప్పకుండ అదృశ్యమైనట్లు తాలుక పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ నెల 26న బుధవా రం మా అక్క దగ్గరకు వెళ్లి వస్తానని భర్త వద్ద చెప్పి వెళ్లింది. అయితే ఇప్పటివరకు రాకపోవడంతో అనిత తండ్రి దుబ్బరం గన్నకు భర్త శ్రీనివాసులు తెలియజేశారు. చుట్టుపక్కల బంధువుల ఊర్లలో వెతికినా కనబడక పోవడంతో గురువారం తాలుక పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఫిర్యాదు చేయడంతో తండ్రి రంగన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని తాలుక పోలీసులు తెలిపారు.

# అవినీతికి పాల్పడుతున్న ఆర్ఐఓను సస్పెండ్ చేయాలి

- కలెక్టరేట్ వద్ద ఆర్ఐఓ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నం
- అడ్డుకున్న పోలీసులు



పోలీసులు,విద్యార్థులకు మధ్య తోపులాట జరుగుతున్న దృశ్యం

**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** అవినీతి, అక్రమాలకు పాల్పడుతున్న ఇంటర్ బోర్డు అధికారి (ఆర్ఐఓ) గురువయ్య శెట్టిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ గురువారం కర్నూలు కలెక్టరేట్ ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఐఓ గురువయ్య శెట్టి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నేపథ్యంలో పోలీసులు దగ్ధాన్ని అడ్డుకున్నారు. ఈ నేపథ్యలలో విద్యార్థి సంఘాల నాయకులు, పోలీసులకు మధ్య కొద్దిసేపు వాగ్వివాదం చోటు చేసుకుంది. అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సోమన్న,షాబీర్ బాషలు మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనలు పట్టించుకోకుండ విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్ల ప్రక్రియ చేస్తున్న ప్రైవేటు కళాశాలలపై ఆర్ఐఓ చర్యలు తీసుకోవడంలో పూర్తిగా విఫలం చెందారన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వివిధ కాలనీల్లో రంగురంగుల కరపత్రాల పంపిణీతో పాటు భారీ హోర్డింగ్‌లు పెట్టి ప్రచారం చేస్తున్నప్పటికీ ఇంటర్ అధికారులు పట్టించుకోకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ధనార్జనే ధ్యేయంగా నడుపుతున్న కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో ఆర్ఐఓ అంతర్యం ఏమిటో బహిరంగంగా తెలపాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఇంటర్ బోర్డు అధికారులు స్పందించి కర్నూలు ఆర్ఐఓను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతకుముందు ఆర్ఐఓ దిష్టిబొమ్మ దగ్ధానికి యత్నించిన విద్యార్థి సంఘాల నాయకులను పోలీసులు 3వ పట్టణ పోలీస్‌స్టేసన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్ కుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు, అభి, అశోక్, బాలికల కన్వినర్ అక్షర తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా హరినాథ్ చౌదరి



**కల్లూరు, మేజర్‌న్యూస్ :** కర్నూలు బార్ అసోసియేషన్ నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా పి హరినాథ్ చౌదరి, ఎం వెంకటేశ్వర్లు ఎన్నిక య్యారు. గురువారం కర్నూలు బార్ అసోసియేషన్‌లో జరిగిన ఎన్నిక ల్లో కర్నూలు జిల్లా న్యాయవాదుల సంఘం అధ్యక్షులుగా పి హరినాథ్ చౌదరి 92ఓట్ల మెజార్టీతో తన ప్రత్యర్థి బి మురళీమోహన్‌పై గెలుపొం దారు. ప్రధాన కార్యదర్శి స్థానానికి జరిగిన పోటీలో ఎం వెంకటేశ్వర్లు తన ప్రత్యర్థి ఎం ఆంజనేయులుపై 76ఓట్ల మెజార్టీతో నెగ్గారు. జాయింట్ సెక్రటరీ స్థానికి పోటీ చేసిన ఎం బాలసుబ్రమణ్యం తన ప్రత్యర్థి బికె నాగరాజుపై 411ఓట్ల భారీ మెజార్టీతో విజయం సాధించా రు. లైబ్రరీ సెక్రటరీ స్థానానికి పోటీలో ఉన్న పి చంద్రశేఖర్ తన ప్రత్యర్థి సఫత్‌పై భారీ మెజార్టీతో విజయం సొంతం చేసుకోగా ఉపాధ్యక్ష, కోశాధికారి, క్రీడా కల్చరల్ కార్యదర్శి, మహిళా ప్రతినిధి స్థానాలకు త్రివిక్రమ్, గౌతమ్ మానే, బెస్త సుధాకర్, హెచ్‌కె అరుణలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గురువారం సాయంత్రం ఎన్నికల అధికారులు జి విజయ్ కుమార్, కె రంగనాథ్, సి ప్రభాకర్‌రెడ్డిలు గెలుపొందిన వారికి డిక్లరేషన్ పత్రాలు అందచేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోటీ చేసిన అభ్యర్థులు హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. 856మంది ఓటర్లు ఉండగా 767మంది తమ ఓటు హక్కును వినియోగించుకు న్నారు. ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగింది. నూతనంగా ఎన్నికైన బార్ అసోసియేషన్ అధ్యక్ష,కార్య దర్శులతో పాటు సభ్యులందరు సాయంత్రం జిల్లా కోర్టు నుండి ము న్సిఫ్ కోర్టు మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# పుట్టగొడుగుల అభివృద్ధిపై విద్యార్థులకు శిక్షణ



రామకృష్ణారెడ్డికి పుట్టగొడుగుల కిట్‌ను అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల శ్రీరామ కృష్ణ డిగ్రీ కళాశాలలో పుట్టగొడుగుల పెంపకంపై బీఎస్సీ వృక్ష శాస్త్రం విభాగానికి చెందిన అధ్యాపకులు మోహన్ మురళీధర్, అంద్రూస్‌లు 45రోజుల శిక్షణ ఇచ్చినట్లు చైర్మన్ డాక్టర్ రామకృష్ణారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ పుట్టగొడుగులు ప్రకృతి ఇచ్చిన ప్రసాదం అని ప్రాచీన కాలంలో ఏవిధంగా లభించేవి ప్రస్తుత పరిస్థితుల్లో ఏవిధంగా సాగుచేయాలో వివరించారు. ప్రగతి మాట్లాడుతూ పుట్టగొడుగుల ప్రాముఖ్యత, మాంసా హారానికి మారుగా వీటిని మన ఆహారపు అలవాట్లు గా చేర్చుకోవడం వల్ల మన ఆరోగ్యం మెరుగు పడుతుందని వివరించారు. ప్రిన్సిపల్ సుబ్బయ్య మాట్లాడుతూ సేంద్రియ పద్ధతులలో పుట్టగొడుగులు పెంచడం ఎంతో ఆనందదాయకంగా ఉందని ఈ పెంపకం ద్వారా విద్యార్థులను స్వయం ఉపాధి వైపు మళ్లించడానికి ఒక గొప్ప అవకాశం అని వివరిం చారు. ఈపుట్టగొడుగుల విజయోత్సవ సభను జయ ప్రదం చేసిన కళాశాల వృక్షశాస్త్ర విభాగం అధిపతి మోహన్, అంద్రూస్‌ను కళాశాల యాజమాన్యం అభినందించారు.

# ఫోక్సో కేసులు పరిష్కరించేందుకు ప్రత్యేక కోర్టు కలదు



మాట్లాడుతున్న జడ్జి అపర్ణ

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఫోక్సో కేసులు త్వరితగతిన పరిష్కరించేం దుకు ప్రత్యేక కోర్టు కలదని జుడీషియల్ మేజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్‌క్లాస్ జడ్జి అపర్ణ అన్నారు. బుధ వారం న్యాయ సేవాధికార సంస్థ ఆద్వర్యంలో జి సింగవరం గ్రామం లో ప్రభుత్వ హైస్కూల్‌లో విద్యార్థుల కు న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేసి ఫోక్సో యాక్ట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి అపర్ణ మాట్లాడుతూ ఎవరైనా 18సం॥లలోపు పిల్లలపై లైంగిక నేరాలకు పాల్పడితే కఠిన శిక్షలు తప్పవన్నారు. లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం 2012ప్రకారం పిల్లలపై లైంగిక వేధింపులకు పాల్పడితే కఠిన శిక్షలు కలవని తెలిపారు. పిల్లలు లైంగిక వేధింపులకు పాల్పడకుండ ఈ ఫోక్సో యాక్ట్ ఉపయోగపడుతుందన్నారు. ఈ ఫోక్సో కేసులను త్వరితగతిన పరిష్కరిం చేందుకు ప్రత్యేక కోర్టు కలదని తెలిపారు. పిల్లలకు ఏదైన సమస్య వస్తే చైల్డ్ హెల్ప్‌లైన్ 1098కి ఫోన్ చేసి చెప్పవచ్చన్నారు. ఈ సదస్సులో ఇంచార్జ్ హెడ్‌మాస్టర్ సుబ్బరాయుడు, టీచర్స్ షర్మిల, ఆదిలక్ష్మి, మృదుల, శ్యామలమ్మ పాల్గొన్నారు.

## వైసీపీ నాయకుడిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పా



**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వరపురం గ్రామ వైసీపీ నాయకులు వెంకటేశ్వరరెడ్డి తండ్రి రామసుబ్బారెడ్డిని మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్‌రెడ్డి పరామర్శిం చారు. రామసుబ్బారెడ్డికి బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో వైద్య పరీక్షలు నిర్వహించుకొని ఇంటికి రావడంతో గురువారం శిల్పా రవి వెంకటేశ్వరరెడ్డికి వెళ్ళి రామసుబ్బారెడ్డిని పరామర్శించి ధైర్యంగా ఉండాలంటూ ధైర్యం చెప్పారు. అదే విధంగా వారి కుటుంబ సభ్యులు కూడా అధైర్య పడవలసిన అవసరం లేదన్నారు. కొన్ని రోజులు జాగ్రత్తలు వహిస్తే త్వరగా కోలుకుంటారని అన్నారు. మాజీ ఎమ్మెల్యే శిల్పా వెంట వైసీపీ నాయకులు దేశం సుధాకర్‌రెడ్డి, సోమశేఖర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, గ్రామ వైసీపీ నాయకులు ఉన్నారు.

# 90 లీటర్ల నాటుసారా స్వాధీనం – ఇద్దరు విక్రేతలు అరెస్ట్



సాటుసారాను స్వాధీనం చేసుకున్న ఎక్సైజ్ సిఐ, పోలీసులు

**ప్యాపిలి, మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని రాచర్ల గ్రామంలో నాటు సారాను విక్రయిస్తున్నారన్న సమా చారం మేరకు గురువారం ప్రొహి బిషన్, ఎక్సైజ్ సిఐ వరలక్ష్మి ఆధ్వర్యం లో నిర్వహించిన దాడులలో గ్రామా నికి చెందిన వెంకటేష్, మంగేనా యక్‌ల నుండి 90 లీటర్ల నాటుసారా ను స్వాధీనం చేసుకొని, ఇద్దరు విక్రేతలను అరెస్ట్ చేసినట్లు సిఐ వరలక్ష్మి తెలిపారు. ఈ దాడులలో ఎస్సైలు సోమశేఖర్, దౌలత్ ఖాన్, హెడ్ కానిస్టేబుల్ సుధాకర్‌రెడ్డి, కానిస్టేబుల్ గోపాల్‌సింగ్, చెన్నకృష్ణలు పాల్గొన్నారు.

# 4 పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలం పాట

- నగరపాలకకు రూ. 16.03 లక్షల ఆదాయం
- అనివార్య కారణాలతో 2 ప్రదేశాల వేలం పాట వాయిదా

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** నగరంలో వివిధ ప్రాంతాల్లో వాహనాల పార్కింగ్ ప్రదేశాలకు నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు ఆద్వర్యంలో గురువారం బహిరంగ వేలంపాట నిర్వహించారు. స్థానిక ఎస్‌బిఐ ఎంప్లాయిస్ కాలనీలోని కౌన్సిల్ హాల్‌లో ప్రశాంతంగా వేలంపాటలు ముగిశాయి. మొత్తం 6పార్కింగ్ ప్రదేశాలకు బహిరంగ వేలంపాట నిర్వహించాల్సి ఉండగా అనివార్య కారణాల వల్ల రెండింటికి వాయిదా పడ్డాయి. వినాయక ఘాట్ పార్కింగ్ ప్రదేశానికి ఎవరు పాటపాడటానికి ముందుకు రాకపోగా నగరపాలక సంస్థ కార్యాలయంలోని పార్కింగ్ ప్రదేశానికి అనివార్య కారణాలతో వాయిదా వేశారు. మిగిలిన 4పార్కింగ్ ప్రదేశాల వేలంపాట ద్వారా నగరపాలకకు రూ. 16.03లక్షల ఆదాయం సమకూరింది. అదనపు కమీషనర్ ఆర్‌జివి కృష్ణ, ఆర్ఓ జునైద్, సూపరింటెండెంట్ వాజిద్, ఆర్ఐలు తిప్పన్న, ఖలీల్, సుహైల్, డిపిఓ వినోద్, వందన తదితరులు పాల్గొన్నారు.

# ఐడియా తాన్ ముఖ్య ఉద్దేశ్యం స్టార్ట్ అప్‌ను ప్రోత్సహించడమే

**కల్లూరు, మేజర్‌న్యూస్ :** ఐడియా తాన్ 2025 కార్యక్రమాన్ని నిర్వహించడం యొక్క ముఖ్య ఉద్దేశ్యం స్టార్ట్ అప్‌ను ప్రోత్సహించడమేనని రవీంద్ర విద్యాసంస్థల చైర్మన్ మోహన్ కుమార్ అన్నారు. స్థానిక వెంకాయపల్లెలో రవీంద్ర మహిళా ఇంజనీరింగ్ కాలేజీ మరియు పుల్లయ్య ఇంజనీరింగ్ కాలేజీలు సంయుక్తంగా ఐడియా తాన్ 2025 బిజినెస్‌ను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా చైర్మన్ మోహన్ కుమార్, గౌరవ అతిథిగా డాక్టర్ మురళీధర్‌రెడ్డి(ప్రొఫెసర్ కేంబ్రిడ్జ్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ బెంగళూరు) హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి కీనోట్ స్పీకర్స్‌గా ప్రిన్సిపల్స్ డాక్టర్ కెఈ శ్రీనివాసమూర్తి, డాక్టర్ శ్రీనివాసరావులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మోహన్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు నూతన మరియు వినూత్నమైన ఆలోచనలతో ముందుకు వస్తే కాలేజీ యాజమాన్యం అందులో పెట్టుబడి పెట్టడానికి ముందుంటుందని తెలియజేశారు. ఇలాంటి కార్యక్రమాలు యువతలో సృజనాత్మకశక్తిని వెలికితీస్తూ వారిలో ఉన్న కొత్త ఆలోచనలకు పునాదులు వేయడానికి తోడ్పడతాయన్నారు. మీ ఆలోచనలు మీ ఎదుగుదలతో పాటు కంపెనీ, సంస్థల ఎదుగుదలకు ఎంతగానో ఉపయోగపడాలని డాక్టర్ వై మురళీధర్‌రెడ్డి అన్నారు.

# స్వచ్ఛతలో ర్యాంకు సాధించేందుకు సహకరించండి

**కర్నూలు నగరం, మేజర్‌న్యూస్ :** స్వచ్ఛతలో దేశంలోనే మొదటి ర్యాంకు సాధించేందుకు నగర ప్రజలు తమ సహకారం అందించాలని నగరపాలక కమీషనర్ యస్ రవీంద్రబాబు గురువారం ఓ ప్రకటనలో కోరారు. కేంద్ర ప్రభుత్వం స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఏటా నగరాల్లో, పట్టణాల్లో పారిశుద్ధ్య స్థితిగతులపై మదింపు జరిపి ర్యాంకులు ప్రకటిస్తుందని కర్నూలు ప్రారంభంలో 22వ ర్యాంకులో ఉండగా, నగర ప్రజల సహకారంతో గత ఏడాది నగరం 32వ ర్యాంకు సాధించిందన్నారు. సింగిల్ డిజిట్ ర్యాంకు సాధించేందుకు నగరంలోని ప్రతి పౌరుడి సహకారం చాలా అవసరం ఉందన్నారు. ఇందు కోసం స్వచ్ఛ సర్వేక్షణ్ వెబ్‌సైట్‌ను ఓపెన్ చేసి స్వచ్ఛతకు సంబంధించిన పది ప్రశ్నలకు జవాబులు ఇవ్వాలని కోరారు. ఈ సర్వే ఈ నెల 31వ తేదీ పూర్తవుతుందని కర్నూలు నగర ర్యాంకును జాతీయ స్థాయిలో అగ్రగామిగా నిలబెట్టేందుకు ప్రతి పౌరుడు ఫీడ్ బ్యాక్ నమోదు చేయాలని కమీషనర్ కోరారు.

# నిబంధనలు పాటించని బిఈడి కళాశాలలను సీజ్ చేయాలి



**కర్నూలు స్పోర్ట్స్, మేజర్‌న్యూస్ :** రాయలసీమ యూనివర్సిటీ పరిధిలో ఉన్న నిబంధనలను పాటించని ప్రైవేటు బిఈడి కళాశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐవైఎఫ్ ఆద్వర్యంలో గురువారం రాయలసీమ యూనివర్సిటీ రిజిస్ట్రర్ విజయభాస్కర్‌నాయుడును కలిసి వినతిపత్రాన్ని అందచేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, నగర కార్యదర్శి బీసన్నలు మాట్లాడుతూ ప్రైవేటు బిఈడి కళాశాలల్లో అడ్మిషన్స్ ఫుల్..సిబ్బంది నిల్..అన్నచందంగా మారాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం 100మంది విద్యార్థులు ఉన్న ప్రతి బిఈడి కళాశాలలో 16మంది లెక్చరర్లను నియమించాలని ఉన్నప్పటికీ నియమించకుండ ఇష్టానుసారంగా యాజమాన్యాలు వ్యవహరిస్తున్నాయని రిజిస్ట్రర్ దృష్టికి తీసుకొచ్చామన్నారు. యూనివర్సిటీ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల ప్రైవేటు బిఈడి కళాశా లల్లో యాజమాన్యాలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నాయని అన్నారు. ఇప్పటికైనా వర్సిటీ అధికారులు స్పందించి కళాశాలల యాజమాన్యాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

సూర్య







■ పట్టించుకోని నాయకులు, అధికారులు ■ ఆత్మహత్యలే శరణ్యమంటున్న అన్నదాతలు

# నీరులేక.. ఎండుతున్న పంటలు..!

శిరివెళ్ల, మేజర్‌న్యూస్ : ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికొచ్చే సమయంలో పంట ఎండిపోయి పెట్టిన పెట్టుబడి రాక ఇబ్బందుల్లో ఉన్న రైతన్నను ఆదుకునే నాదుడే కరవయ్యాడు. చివరాకరుకు ఆత్మహత్యలే శరణ్యమంటూ లబోదిబోమంటూ అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటలకు నీరు రాకపోవడంతో మండల పరిధిలోని 16వ లాక్ వద్ద రైతులంతా ఆవేదన వ్యక్తం చేశారు. గోవిందపల్లె, కామినేనిపల్లె, వీరారెడ్డిపల్లె, కోటపాడు, యర్రగుంట్ల, పూలతోట కొట్టాల, తదితర గ్రామాలకు చెందిన రైతులు గత నాలుగు నెలల నుంచి వేసిన పంటను కాపాడుకుంటున్నారు. ఇంకో పది రోజుల్లో పంట చేతికొస్తుందని ఆశతో ఎదురు చూస్తున్న రైతన్నకు ఎదురుదెబ్బ తగిలింది. పంటలు ఎండిపోయి అప్పులు మాత్రమే కనబడుతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. 16వ లాక్ వద్ద వంతుల ప్రకారం నీరు వదులుతూ అధికారులు ఒక ఒప్పంద పత్రాన్ని ఆరోజు రైతన్నలతో రాసుకోవడం జరిగింది. ఆళ్లగడ్డ వైపు 5 రోజులు, మిగిలిన గ్రామాల వైపు 5 రోజులు అని ఒప్పంద పత్రంలో పేర్కొన్నారు. బుధవారంతో 10 రోజులు అవుతున్నా కెసి కెనాల్ నుంచి వచ్చే నీరు మొత్తం ఆళ్లగడ్డ వైపు వెళ్తున్నాయే తప్ప శిరివెళ్ల వైపు గానీ గోవిందపల్లె వైపు గానీ రావడం లేదని రైతులు తెలిపారు. ఎండిన పంటలు చూస్తూ నీరు కోసం ఎదురుచూస్తూ రైతన్నలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒప్పందం ప్రకారం నీరు వదిలితే ఎండిన పంటలకు నీరు అంది కొంచమై న ఉపశమనం కలుగుతుందని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా నాయకులు, అధికారులు స్పందించి పంట పొలాలకు నీరు అందించి కాపాడాలని రైతులు కోరారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే బుడ్డా

### – కన్నడ పాదయాత్రికులతో ముచ్చటించిన ఎమ్మెల్యే బుడ్డా



**ఆత్మకూరు, మేజర్ న్యూస్:** రంజాన్ పర్వ దినాన్ని పురస్కరించు కొని ముస్లింలు ఏర్పా టు చేసిన ఇఫ్తార్ విం దులో శ్రీశైలం నియోజ కవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి పాల్గొని వారితో భోజనం చేశా రు. గురువారం పట్ట ణంలోని మక్కామసీద్‌లో ముస్లిం సోద రులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుతో పాటు ప్రత్యేక ప్రార్థనలతో ఎమ్మెల్యే పాల్గొన్నారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే బుడ్డా మాట్లాడుతూ అత్యంత భక్తి శ్రద్దలతో కఠోర ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదరులకు అల్లా ఎప్పుడు తోడుంటారని అన్నారు. పవిత్ర రంజాన్ మాసం లో ముస్లింలు అంతా ప్రత్యేక ప్రార్థనలతో గడుపుతారని, వారి ప్రార్థనలు ఆలికించి ముస్లింల సంక్షేమా భివృద్ధికి కృషి చేసేలా కూటమి ప్రభుత్వానికి అల్లా సహరిస్తారని ఆకాంక్షించారు. అనంతరం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా వెళ్లే పాదయాత్రికులతో ముచ్చటించారు. పాదయాత్రగా వెళ్తు టిడిపి కార్యాలయం వద్ద సేదతీరుతున్న కన్నడ భక్తులను కలిసి వారి సౌకర్యాలపై ఆరా తీశారు. మల్లన్న ఆశీస్సులతో పాదయాత్ర సుభప్రదంగా క్షేమంగా జరుగుతుందని అన్నారు. ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యేతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ చౌడేశ్వఅమ్మవారి జ్యోతి మహోత్సవానికి పారిశుధ్య కార్మికుల ఏర్పాటు



**బనగానపల్లెరూరల్,న్యూస్:** నందవరం శ్రీ చౌడేశ్వరీ అమ్మవారి జ్యోతి ఉత్సవా లలో భాగంగా అమ్మవారి రాయబారాది జ్యోతి రథవ ంతోత్సవాల సందర్భంగా ఆలయంలో పని చేయ డానికి పారిశుధ్య కార్మికుల ను ఏర్పాటు చేసినట్లు ఈ.ఒ.ఆర్డీ సతీష్ కుమార్ రెడ్డి తెలిపారు. ఈ నెల 29వ తేదీ నుండి 5వ తేదీ వరకు ఆలయంలో పని చేయడానికి పారిశుధ్య కార్మికులను సమీప గ్రామాలైన బనగానపల్లె, పలుకూరు, చెరువుపల్లె గ్రామ పంచాయితీ నుండి పారిశుధ్య కార్మికులను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఆయా గ్రామాలకు చెందిన పంచాయితీ సెక్రెటరీలు కూడా అందుబాటులో ఉండి అమ్మవారి ఉత్సవాలను విజయవంతం చేయడానికి సహకరించాలని వారు కోరారు.

# జొన్నల కొనుగోలు చేపట్టి రైతులను ఆదుకోవాలి

### – బొజ్జ దశరథ రామిరెడ్డి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నంద్యాల జిల్లాలో రైతులు విస్తృతంగా జొన్న పంటను సాగు చేశారని బహిరంగ మార్కెట్‌లో ప్రభుత్వ మద్దతు ధర కంటే తక్కువగా ధర ఉందని ప్రభుత్వం తక్షణమే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని రాయలసీమ సాగునీటి సాధనా సమితి అధ్యక్షులు బొజ్జ దశరథ రామిరెడ్డి గురువారం జిల్లా జాయింట్ క లెక్టర్ విష్ణు చరణ్‌కు వినతిపత్రం అందించారు. పాణ్యం, గడివేముల, గోస్పాడు మండలాల రైతులతో కలిసి జెసిని కలిశారు. ప్రజా ప్రతినిధులు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని చెప్పి మూడు వారాలు అవుతున్నా కేంద్రాలను ఏర్పాటు చేయలేదని అన్నారు. త్వరితగతిన కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని కోరారు. వచ్చే వారం నుంచి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు జెసి తెలిపారని దశరథ రామిరెడ్డి తెలిపారు. అంత వరకు రైతులు ధాన్యాన్ని కాపాడుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గడిగరేవుల సర్పంచు హరినాథ్ రెడ్డి, బలపనూరు మురళీధర్ రెడ్డి, యాళ్లూరు దశరథ రామిరెడ్డి, ఆయా మండలాల రైతులు, తదితరులు పాల్గొన్నారు.



జెసికి వినతిపత్రం అందజేస్తున్న రైతులు

## భగవంతుని సేవలో భక్తులు.. కన్నడీగుల సేవలో రెడ్ క్రాస్ సభ్యులు

### -కైలాస ద్వారం వద్ద రెడ్ క్రాస్ సొసైటీ ఉచిత వైద్య శిబిరం

**శ్రీశైలం,మేజర్ న్యూస్:** నంద్యాల జిల్లా కలెక్టర్,రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షులు రాజకుమారి ఆదేశాల మేరకు జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల,కర్నూల్ జిల్లా చైర్మన్ గోవింద రెడ్డి సూచనల మేరకు ఉగాది సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో శ్రీశైల కైలాస ద్వారం వద్ద ఉచిత వైద్య సేవల శిబిరం ఏర్పాటు చేసినట్టు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ శ్రీశైలం బ్రాంచ్ చైర్మన్ ఎస్.నాగ శేషయ్య తెలిపారు. ఉగాది బ్రహ్మోత్సవాలు ప్రారంభం కావడంతో భక్తుల తాకిడి అధికంగా పెరగడం వలన వేల మంది కన్నడ భక్తులు ఎన్నో కిలోమీటర్ల దూరం ప్రయాణం చేసి వస్తున్న భక్తుల కొరకు లక్షల రూపాయలు వెచ్చించి రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందిస్తున్నామని చైర్మన్ నాగ శేషయ్య తెలిపారు.ఈ వైద్య శిబిరంలో ఉగాది బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని భక్తులకు, పేదలకు ఉచితంగా టాబ్లెట్స్, ఆయింట్మెంట్ చిన్న పిల్లలకి సిరప్ లు,ఓఆర్ఎస్ ద్రావకం ప్యాకెట్ మొదలైన ఉచిత వైద్య సేవలు అందిస్తుందని తెలిపారు.గత 22 సంవత్సరాలుగా ఏటా మహాశివరాత్రి, ఉగాది మహోత్సవాల్లో మల్లన్న భక్తులకు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు. పల్స్ ఆక్సిమీటర్,బీపీ చెకింగ్, ఈసీజీ మిషన్,ఆక్సిజన్ సిలిండర్ అన్ని అందుబాటులో ఉంటాయని భక్తులు ఈ సేవలను వినియోగించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల రెడ్ క్రాస్ సభ్యులు గ్రామీణ వైద్యులు ప్రసాద్,విజయలక్ష్మి,సత్తార్, భాస్కర్,సభ్యులు విష్ణు వర్ధన్ రెడ్డి, హరి కేశవ్,ప్రమోద్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలంలో బాంబ్, డాగ్ స్క్వాడ్ తనిఖీలు



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** ఉగాది మహోత్సవాల నేపథ్యంలో శ్రీశైలంలో బాంబ్,డాగ్ స్క్వాడ్ సిబ్బంది ముమ్మరంగా తనిఖీలు చేపడుతున్నారు.పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శ్రీశైల క్షేత్రంలో అణువణువునా జల్లెడ పడుతున్నారు. నంద్యాల జిల్లా ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా స్వయంగా క్షేత్ర పరిధిలో పర్యటిస్తూ భద్రత ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. పోలీస్ సిబ్బంది అందరూ అంకితభావంతో నిరంతరం అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వర్తించాలని ఎస్పీ సూచించారు.

## శ్రీశైలంలో కన్నడ భక్తుడి మృతి



**శ్రీశైలం,మేజర్ న్యూస్:** శ్రీశైలంలోని సిద్ధరామప్ప కాంప్లెక్స్ పై నుండి బుధవారం రాత్రి కిందపడిన వ్యక్తి మృతి చెందాడు. ఈ విషయమై శ్రీశైలం సీఐ జీ.ప్రసాద రావు మాట్లాడుతూ.. సిద్ధ రామప్ప కాంప్లెక్స్ పై నుంచి రాత్రి ఓ వ్యక్తి కింద పడి మృతి చెందినట్లు తెలిపారు.కన్నడ భక్తుడుగా భావిస్తున్నట్లు, మృతుడి వివరాలు ఏమి లభ్యం కాలేదని,ఎవరైనా గుర్తిస్తే శ్రీశైలం పోలీసులకు వివరాలు తెలపాలన్నారు.

## ఆరుగురిపై కేసు నమోదు

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది మండలంలోని గోపవరం గ్రామంలో ఘర్షణ కేసులో ఆరుగురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ బుధవారం రాత్రి గోపవరం గ్రామంలో ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో కంబగోని మద్దిలేటి కుమారుడికి తీవ్ర గాయాలు కావడంతో తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

### రాజకీయ స్వార్థంతో తెలుగుదేశం పార్టీపై

# బురద జల్లడం సమంజసం కాదు

**జూపాడుబంగ్లా, మేజర్‌న్యూస్ :** జూపాడుబంగ్లా మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో టీడీపీ మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, టీడీపీ జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వర్‌రెడ్డి ఆధ్వర్యంలో మండల టీడీపీ నాయకుల సమక్షంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కన్వీనర్ వెంకటేశ్వర్లు యాదవ్, జిల్లా అధికార ప్రతినిధి గిరీశ్వరరెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు శ్రీనివాసులు నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి, జంగాల పెద్దన్నలు మాట్లాడుతూ గడిచిన మంగళవారం జరిగిన ఇద్దరు వ్యక్తులకు సంబంధించిన పొలం తగదా ఘర్షణకు సంబంధించి వ్యక్తిగత విషయాలను టీడీపీకి ఆపాదించడం వైసీపీ నాయకులకు సరైనది కాదని వారు అన్నారు. రాజకీయ స్వార్థంతో తెలుగుదేశం పార్టీపై బురద జల్లడం సరైనది కాదని, సమంజసం కాదని, ఈ రోజు రాజకీయ స్వార్థంతో అనవసరంగా లేనిపోని ఆబాండాలు వేస్తూ గొడవ పెట్టుకోవాలనే ఉద్దేశ్యంతోనే టి.లింగాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ నాగార్జునరెడ్డి పొలం దగ్గరకు పోవడం కనిపిస్తుందని అన్నారు. పొలం తగదా విషయంలో బేడ బుడగజంగాల వారిపై దాడి చేయడానికి ప్రయత్నించడంతో బేడ బుడగ జంగాల వారు టి.లింగాపురం గ్రామ సర్పంచ్‌పై, వారి వెంట వచ్చిన వారిపై తిరగబడటం జరిగిందే కానీ ఇందులో ఏలాంటి రాజకీయ ఉద్దేశంలేదని వారు కొట్టిపారేశారు. ఈ పొలం విషయంలో గత ఐదు సంవత్సరాల వైసీపీ పాలనలో కూడా ఏలాంటి గొడవలు లేవు. కేవలం వైసీపీ పార్టీ రాజకీయ లబ్ధి కోసమే ఈ అరాచకానికి వారు దిగజారారని మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అన్నారు. ఇరువురి వ్యక్తులకు సంబంధించిన సొంత ఆస్థి తగదాలను, సొంత విషయాలను కూటమి ప్రభుత్వం రుద్దడం సరికాదని, దీనిని రాజకీయం వైసీపీ చేస్తుందని వారు అన్నారు. బుడగ జంగాల వర్గీయులకు న్యాయం చేయాలని పత్రికా విలేఖరుల సమావేశంలో వారు అన్నారు.అలాగే 2004 సంవత్సరంలోనే 8 బన్నూరు పొలిమేరలో ఉన్న 769/జే సర్వేనంబర్‌లో 16.54 ఎకరాలు, 769/ఐ సర్వేనంబర్‌లో 5.34 ఎకరాల భూమి గతంలోనే పేదలైన బుడగ జంగాలకు చెందిన రైతులకు జీవనాధారం కోసం వారికి భూమిని స్వాధీనం చేసి పట్టాలు ఇచ్చారని వారు అన్నారు. వారికి న్యాయం చేయాలని టీడీపీ నాయకులు పాత్రికేయుల సమావేశంలో కోరారు. మోతే పెద్దన్న మాట్లాడుతూ తగదాకు కారణమైన భూమికి సంబంధించిన పాసుబుక్కులు, పట్టా కాగితాలు, రైతులకు సంబంధించిన బ్యాంక్ నుంచి తీసుకున్న అప్పుకు సంబంధించిన డాక్యుమెంట్లు, అడంగల్ వన్‌బీ, పొలంలో వేసిన బోర్లకు సంబంధించిన కరెంటు బిల్లులు, భూమికి సంబంధించిన ఆర్‌వోఆర్‌లను పత్రికా విలేఖరులకు చూపిస్తూ 30 సంవత్సరాల నుంచి ఏవిధమైన పొలం తగదాలు లేవని, గుంతలుగా ఉన్న ఆ పొలాన్ని సాగు చేసుకుంటూ వస్తున్నామని, కేవలం వైసీపీ నాయకుడు, టి.లింగాపురం గ్రామ సర్పంచ్ నాగార్జునరెడ్డి తమ స్వార్థంతోనే ఏలాగైనా టీడీపీ ప్రభుత్వంపై బురద జల్లాలనే ఉద్దేశ్యంతో ఈ విధమైన గొడవకు దిగడం సిగ్గుచేటని ఆయన అన్నారు. అయినా నేను ఆ నాటి నుంచి ఈ నాటి వరకు ఎప్పుడైనా గౌరు వర్గంలోనే ఉన్నానని అన్నారు. ఈ సమావేశంలో టీడీపీ నాయకులు, మాజీ సర్పంచ్ రవికాంత్, గుండ్రెడ్డి మోహన్‌రెడ్డి, మందడి నారాయణరెడ్డి, రవికుమార్ యాదవ్, హనుమంతురెడ్డి, దేవ సహాయం, రామ్మోహన్‌రెడ్డి, రాముడు, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ నాయకులు

## నవోదయ ఫలితాల్లో ప్యాపిలి విద్యార్థి ప్రతిభ



విద్యార్థి ప్రజ్వల్

**ప్యాపిలి, మేజర్‌న్యూస్ః** ప్యాపిలి పట్టణంలో నివాసం ఉంటున్న అనుమల రామకృష్ణయ్య, అనుమల సతితల కుమారుడు అనుమల ప్రజ్వల్ నవోదయ ఫలితాల్లో ప్రతిభ కనబరిచి సీటు సాధించాడు. ఈ సందర్భంగా తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ పట్టణంలోని శివజ్యోతి విద్యానికేతన్ స్కూల్ నందు విద్యను అభ్యసిస్తున్నాడని, నవోదయ కాంపిటీషన్ పరీక్షలో ఉత్తమమైన ర్యాంక్ సాధించడం సంతోషంగా ఉందన్నారు. అనంతరం కేక్ కట్ చేసి ప్రజ్వల్‌ను తల్లిదండ్రులు అభినందించారు.

## సీఎం సహాయ నిధి పేదలకు వరం




**మంత్రాలయంరూరల్, మేజర్‌న్యూస్ :** సీఎం సహాయ నిధి పేదలకు వరంలాంటిదని టీడీపీ ఇంచార్జీ రాఘవేంద్రరెడ్డి పేర్కొన్నారు. మంత్రాలయం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఇంచార్జీ కార్యాలయంలో రూ.2లక్షల చెక్కును అందజేశారు. కౌతాళం మండలం హువ్వనూరు గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకులు సత్య నారాయణ రాజు కొన్ని రోజులుగా ఆపరేషన్ కోసం ఇబ్బందులు పడుతుండగా, మంత్రాలయం టీడీపీ ఇంచార్జీ లెటర్ ప్యాడ్‌తో సీఎం సహాయ నిధికి ముందుగానే రూ.2లక్షల ఎల్‌ఓసిని ఆయనకు అందజేశారు. కోసిగి మండల నాయకులు ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, మారుతి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పాఠశాలలను ఆకస్మిక తనిఖీ



రికార్డులు తనిఖీ చేస్తున్న ఎంఈఓ-2 ఓంకార్ యాదవ్

**ఓర్వకల్లు, మేజర్‌న్యూస్ ః** మండల పరిధిలోని నన్నూరు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలను ఎంఈఓ-2 ఓంకార్ యాదవ్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలను, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది హాజరైన విషయాలను పరిశీలించారు. తదుపరి పాఠశాలకు సంబంధించిన వివిధ రకాల దస్త్రాలను తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం విషయంలో విద్యార్థులకు అందించాల్సిన నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను సూచించారు. సమయపాలన ప్రకారం పాఠశాలను నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## నందీశ్వరునికి విశేష అభిషేకం



నందీశ్వరునికి అభిషేకం నిర్వహిస్తున్న దృశ్యం

**మహానంది, మేజర్‌న్యూస్ :** మహానంది పుణ్యక్షేత్రంలోని గర్భాలయం ముందు వెలిసిన నందీశ్వరునికి విశేష పంచామృతాభిషేకాలు నిర్వహించారు. గురువారం ఫాల్గుణ బహుళ త్రయోదశి మహాప్రదోషం సందర్భంగా పంచామృతాభిషేకాలను నిర్వహించారు. ముందుగా వేద పండితులు బ్రహ్మశ్రీ రవిశంకర్ అవధాని వేదమంత్రాలతో గణపతి పూజ, పుణ్యాహవాచనం, నందీశ్వరాభిషేకం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక హారతులు ఇచ్చి ప్రత్యేక అలంకారాలతో భక్తులకు దర్శనం కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సిబ్బంది, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో గురురాజా విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న డైరెక్టర్ షేక్షావలిరెడ్డి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీగురురాజ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు నేషనల్ సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో జాతీయస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించినట్లుగా స్కూల్ డైరెక్టర్ షేక్షావలిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ స్థాయిలో నిర్వహించిన సైన్స్ టాలెంట్ లో ఒలంపియాడ్ విద్యార్థులు నేషనల్ లెవెల్‌లో 13మంది విద్యార్థులు ర్యాంకులు సాధించి నట్లు తెలిపారు. బ్రెయిన్ బాక్స్ ఫౌండేషన్ ద్వారా మ్యాథ్స్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ సబ్జెక్టులలో ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని ర్యాంకులే నిదర్శనమన్నారు. ర్యాంకులను సాధించిన విద్యార్థులకు మెడల్స్‌తో పాటు ప్రశంసా పత్రాలను అందజేశారు. విద్యార్థుల ర్యాంకుల సాధనకు శిక్షణ అందించిన ఒలంపియాడ్ ఉపాధ్యాయ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## డ్రైనేజీ కాల్వల నిర్మాణానికి ఎమ్మెల్యే కోట్ల భూమిపూజ



**డోన్, మేజర్‌న్యూస్ః** పట్టణంలోని శ్రీనివాసనగర్‌లో రూ.6.3లక్షల నిధులతో చేపట్టిన డ్రైనేజ్ కాల్వల నిర్మాణానికి ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్ ద్వారా స్థానిక ప్రజలకు మెరుగైన పారిశుధ్య సౌకర్యాలు అందుబాటులోకి రానున్నాయనీ, ఇది ప్రజల ఆరోగ్యానికి, జీవన ప్రమాణాలకు సానుకూల ప్రభావం చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రంజాన్ తోఫా కిట్లు పంపిణీ

**నంద్యాల నూనెపల్లె, మేజర్‌న్యూస్ :** ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సయ్యద్ ఇమ్రాన్, గౌరవాధ్యక్షులు అబులైస్ ఆధ్వర్యంలో 421రంజాన్ తోఫా కిట్లను జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ చేతుల మీదుగా పేదలకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఆల్ మేవాలో వివిధ డిపార్ట్‌మెంట్లకు చెందిన ప్రభుత్వ మైనారిటీ ఉద్యోగులు, పేదవారికి సహాయం చేయడం కొనియాడారు. ఈకార్యక్రమంలో మునీర్ అహమ్మద్, జాఫర్ తదితరులు పాల్గొన్నారు.



రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేస్తున్న జాయింట్ కలెక్టర్

## పేదలను ఆదుకున్నప్పుడే నిజమైన పండుగ

**- రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా**

**కర్నూలు, మేజర్ న్యూస్ :** సమాజంలో అట్టడుగున ఉన్న పేదలను ఆదుకోవడం ప్రతి వ్యక్తీ తన కర్తవ్యంగా భావించాలని, పేదలను ఆదు కున్నప్పుడే నిజమైన పండుగని ఆయత్ ఫౌండేషన్ అధ్యక్షుడు, రిటైర్డ్ డీయస్పీ మహబూబ్ బాషా అన్నారు. స్థానిక హౌసింగ్ బోర్డ్ కాలనీలోని నిరుపేద కుటుంబాలకు ఆయత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా కిట్లను అందించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తీ సంతోషంగా జీవించాలని కోరుకోవడమే నిజమైన ప్రార్థన అని అన్నారు. గత పదిహేనేళ్ళుగా తాము తమ సొంత ఖర్చుతో పేద కుటుంబాలకు పండుగ కిట్లు అందిస్తున్నామని అన్నారు. ఆయత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో తాము త్వరలో వినూత్న సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న తెలుగు దేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి వాహిద్



మాట్లాడుతూ ఒక రిటైర్డ్ పోలీసు అధికారి ఆయత్ ఫౌండేషన్ పేరుతో ఒక స్వచ్ఛంద సేవాసంస్థను ఏర్పాటు చేసి సేవాకార్యక్ర మాలు చేయడం హర్షణీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సుమారు వంద కుటుంబాలకు రంజాన్ పండుగ కిట్లను అందించారు. ఈ కార్యక్ర మంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి వహీదా బేగం, సభ్యులు ఆనందరావు, రామమోహన్ రెడ్డి, వెంకట్రాముడు, నాగేశ్వరబాబు, సూర్యకుమార్, జ్యోతిరాణి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీసు భద్రత



**కర్నూలు క్రైం, మేజర్‌న్యూస్ ః** జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు జిల్లాలో గురువారం జడ్‌పి కోఆప్షన్ సభ్యుడు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు, ఉప సర్పంచ్‌ల స్థానాలకు ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాలలో పటిష్టమైన పోలీసు భద్రత ఏర్పాట్లు చేశారు. ఎప్పటికప్పుడు పోలింగ్ కేంద్రాల వద్ద పరిస్థితిని సమీక్షించారు. ఎలాంటి సంఘటనలు తలెత్తకుండా నిష్పక్షపాతంగా ఎన్నికలు సజావుగా జరిగే విధంగా భద్రతాపరమైన చర్యలు చేపట్టారు.

సూర్య
శుక్రవారం | 28 మార్చి 2025

# రీ సర్వే పనులు ప్రారంభం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** పకడ్బందీగా రీ సర్వే పనులను నిర్వహిస్తామని తహశీల్దార్ డి.చంద్రశేఖర్ తెలిపారు,మండల పరిధిలోని మన్నెకుంట గ్రామంలో గురువారం నుండి రీ సర్వే పనులను ప్రారంబించినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్‌ఓలు అయ్యన్న,నాగరత్నమ్మ పలువురు అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేద ముస్లిం మహిళలకు రంజాన్ తోఫా పంపిణీ

తోఫా పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి







**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** నంద్యాల జిల్లా వైసీపీ ఉపాధ్యక్షుడు షేక్ అమీర్ బాషా ఆధ్వర్యంలో చీరలు, రంజాన్ తోఫా కిట్లను మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి చంద్ర కిషోర్ రెడ్డి గురువారం పంపిణీ చేశారు.పట్టణం లోని రెండు వేల మంది పేద ముస్లిం కుటుంబాలకు చీరలు, రంజాన్ తోఫా కిట్లను, దాల్ మిల్ అమీర్, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవి అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ అధికారం ఉన్న లేక పోయినా ప్రతి సంవత్సరం దాల్ మిల్ ఆమీర్ భాష మహిళలకు చీరలు, రంజాన్ తోఫా కిట్లు మహిళలకు అందించడం అభినందనీయమని,అమీర్ కుటుంబాన్ని ప్రజలు గుర్తు పెట్టుకోవాలన్నారు.హామీలను నెరవేర్చని కూటమి ప్రభుత్వాన్ని ప్రజలే ప్రశ్నించాలనీ కోరారు.ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు దేశం సుధాకర్ రెడ్డి, వైసిపి జిల్లా జనరల్ సెక్రెటరీ సోమశేఖర్ రెడ్డి , వైసిపి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవ నగర్ బాషా, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రజకుల సమస్యలపై తక్షణం ప్రభుత్వం స్పందించాలి



**సిరివెళ్ల, మేజర్ న్యూస్ :** ఎస్సీ రిజర్వేషన్ రజకులకు 250 ఏనుట్ల ఉచిత విద్యుత్, బీసీ కార్పొరేషన్‌లోన్లు, ధోబి గాట్లు, ఎలక్షన్ల ముందు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చుకోవాలని అఖిల భారత రజక సంఘం నంద్యాల జిల్లా అధ్యక్షుడు సి. నాగేంద్ర డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ గురువారం నాడు నంద్యాల జిల్లా కమిటీ ఉపాధ్యక్షుడు అమ్మడాల రమణ, ఆళ్లగడ్డ మండల అధ్యక్షుడు ఆది నరసింహుడు నడిపిగురప్ప ఈశ్వరయ్య ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా అఖిలభారత రజక సంఘం మహిళ అధ్యక్షురాలిగా కోటపాడు గ్రామానికి చెందిన లింగమ్మను ఏకగ్రీవంగా వీరి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. లింగమ్మ మాట్లాడుతూ నా మీద అభిమానంతో నాకు ఈ హెూదా కల్పించిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అఖిలభారత రజక సంఘం తరపున రజకుల సమస్యలపై నిత్యం పోరాడుతానని వారు తెలియజేశారు.

# టిడిపి నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే



**పాములపాడు, మేజర్ న్యూస్ :** పాములపాడు మండలకేంద్రంలో టిడిపినాయకులు రాయపాటి గోవిందు తల్లి అచ్చుమ్మ (90) గురువారం మృతి చెందిన సంఘటన తెలుసుకున్న నందికొట్కూరు శాసన సభ్యులు గిత్త జయసూర్య గోవిందు నివాసం చేరుకొనిఅచ్చుమ్మ పార్థివ దేహాన్ని పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఎమ్మెల్యే వెంట సురేంద్ర నాథ్ రెడ్డి, జనార్దన్ రెడ్డిలు ఉన్నారు.

# జిల్లా స్థాయి బీవీ స్మారక క్రికెట్ పోటీలు

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** వేముగోడు,తిప్పనూరు గ్రామాలు నాయకులు సంయుక్తగా శ్రీరామ నవమి, సందర్భంగా జిల్లా స్థాయి బీవీ స్మారక టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ.30,016. రెండవబహుమతి రూ.20,016 మూడవ బహుమతి రూ.10,016 లు అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తి గల క్రీడాకారులు ఈనెల 31వ తేదిలోపు రూ.600 ప్రవేశరుసుము చెల్లించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు. ఈ పోటీలు వేముగోడు గ్రామం నందు ఏప్రిల్ 3వ తేదిన ప్రారంభం అవుతాయని తెలిపారు. ఇతర వివరాలకు 8142381716, 6303932269 లను సంప్రదించాలని కోరారు.

# షార్ట్ సర్క్యూట్ తో బైక్ దగ్ధం

**సి.బెళగల్ మేజర్ న్యూస్ :** సి.బెళగల్ మండలంలో షార్ట్ సర్క్యూట్ తో బైక్ దగ్ధం అయింది. మండల పరిధిలోని ఇనగండ్ల గ్రామానికి చెందిన ఎం.మద్దిలేట్టి తనహెూండా షైన్ ఏపీ. 21సిఎఫ్3363గల ద్విచక్రవాహనంపై సి.బెళగల్ కు వస్తున్న సమయంలో ప్రమాదవషత్ షార్ట్ సర్క్యూట్ తో ఒక్కసారిగా మంటలు చెలరేగి పూర్తిగా దగ్ధం అయింది. ఇందులో ఎం. మద్దిలేట్టి కీ ఇటువంటి ప్రమాదం జరగలేదు.

# మొహమ్మద్ కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటాం: మాజీ ఎమ్మెల్సి గంగుల ప్రభాకర్ రెడ్డి

**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** చాగలమర్రి టోల్ ప్లాజాలో విధులు నిర్వహిస్తు ఆకస్మికంగా అనారోగ్యానికి గురై తిరుపతిలోని ఓ ఆసుపత్రిలో చికిత్స పోందుతూ కోలుకోలేక మృతి చెందిన వైఎస్సార్సిపి నేత షేక్. బాబులాల్ సమీప బంధువు చిత్రగంటి మొమ్మద్(37) కుటుంబాన్ని అన్నీ విధాల ఆదుకుంటామని శాసన మండలి మాజీ సభ్యులు గంగుల ప్రభాకర్రెడ్డి భరోస ఇచ్చారు. ఆయన గురువారం మండల కేంద్రమైన చాగలమర్రిలోని మహబూబవలి కాలనీలో మృతుడు మొహమ్మద్ మృత దేహాన్ని సందర్శించి పూల మాల వేసి ఘనంగానివాళులర్పించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ. వైఎస్సార్సిపికి ఆప్తుడైన జాఫర్ వలి తన కుమారున్ని కోల్పోవడం చాలా భాధాకరం అన్నారు. వారి కుటుంబాన్ని అన్ని విధాలుగా సహయ సహాకారాలు అందించి ఆదుకుంటామన్నారు. మృతుడు మొహమ్మద్కు భార్య ఇద్దరు కూతుర్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సిపి నాయకులు వ్యాపారవేత్తలు చక్రం



మొహమ్మద్ మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల

ముల్లా షబ్బీర్ ఆహమ్మద్. షేక్.నాయబ్బూల్, బి.ఖాజాహుసేన్, జిల్లా మైనారిటి సెల్ అధ్యక్షుడు షేక్.షబ్బీర్, యువజన విభాగం అధ్యక్షుడు వి.మాబుషరీఫ్, పార్టి మండల ఉపాధ్యక్షుడు ఎం.ఖాదర్బాష, ఎంపీటిసి ఫయాజ్, వార్డు మేంబర్లు మాబుస్తున్న అబులా లూర్థయ్య తదితరులు పాల్గోన్నారు.

# బార్ అసొసియేషన్ అధ్యక్షుడిగా మధుబాబు ఘన విజయం



– ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలు



నూతనంగా ఎన్నికైన వారిని అభినందిస్తున్న న్యాయవాదులు

**పత్తికొండ, మేజర్ న్యూస్ :** పత్తికొండ జూనియర్ సీవిల్ జడ్జి కోర్టు బార్ అసొసియేషన్ నూతన అధ్యక్షుడిగా మధుబాబు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ఆవుల మైరాముడు ప్రకటించారు. గురువారం పత్తికొండ బార్ అసొసియేషన్ ఎన్నికలు జరిగాయి. అధ్యక్ష పదవికి మధుబాబు 28, ఉపాధ్యక్ష పదవికి రవి కుమార్ 9, జనరల్ సెక్రటరీ పదవికి భాస్కర్ 21, కోశాధికారి పదవికి సూరజ్ నబీ 17, సెక్రటరీ కం లైబ్రరియన్ పదవికి నర్సారావు 25 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో న్యాయవాదుల ఓట్లు97ఉండగా,91ఓట్లుపోల్అయ్యాయి.అధ్యక్ష పదవికి మధుబాబు, బాల బాష పోటీ పడ్డారు. ఉత్కంఠ భరితంగా కొనసాగిన పోటీలో ప్రత్యర్థి బాలభాషపై మధుబాబు 28ఓట్ల మెజార్టీ ఆధిక్యంతో విజయఢంకా మ్రోగించారు. ఎన్నికల అధికారి అధ్యక్ష నియామక పత్రాన్ని నూతన అధ్యక్షుడుకు అందజేశారు. అనంతరం మధుబాబు మాట్లాడుతూ, న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తన విజయానికి సహకరించిన న్యాయవాదులందరికి ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# తేనేటీగల దాడిలో ఇరిగేషన్ విజిలెన్స్ అధికారులకు గాయాలు


**వెల్దుర్తి, మేజర్‌న్యూస్ః** తేనేటీగల దాడిలో ఇరిగేషన్ విజిలెన్స్ అధికారులు గాయపడిన సంఘటన గురువారం వెల్దుర్తి మండలంలో చోటు చేసుకుంది. మండల పరిధిలోని ఎల్.నగరం మజరా గ్రామమైన ఎల్. తాండ గ్రామ పరిధిలో గత టీడీపీ ప్రభుత్వ హయాంలో 2018లో నిర్మించిన మూడు చెక్ డ్యాముల నిర్మాణంలో భారీ అవినీతి జరిగిందంటూ సమాచారం అందుకున్న అధికారులు గురువారం ఇరిగేషన్ విజిలెన్స్ జేఈలు ఆనంద్ బాబు, శ్రీనివాసరావు, రవినాయక్, ఇరిగేషన్ క్వాలిటీ కంట్రోలర్ జేఈలు కృష్ణప్రియ, మనోజ్ మండలంలోనే విధి నిర్వహణలో ఉన్న ఇరిగే షన్ ఏఈలు రియాజు, నాగరాజుఇరువురు విషయం తెలుసుకొని సంఘటన స్థలానికి చేరుకొని తేనేటీగల దాడిలో గాయపడిన అధికారులను వైద్యం కోసం వెల్దుర్తి సిహెచ్‌సి ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రథమ చికిత్స చేయించి, మెరుగైన వైద్యం కోసం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# కరాటేతోనే ఆత్మరక్షణ – బి.సి రాజారెడ్డి

- విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు అవసరం
- విద్యార్థులకు మెడల్స్ సర్టిఫికేట్లు అందించిన బి.సి రాజారెడ్డి



కరాటే క్రీడాకారులతో బి.సి రాజారెడ్డి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** విద్యార్థినీ విద్యార్థులకు కరాటే నేర్చుకోవడం వల్ల ఆత్మరక్షణతోపాటు శారీరక, మానసిక ధృఢత్వం లభిస్తుందని బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి అన్నారు. గురువారంనాడు పట్టణ సమీపంలోని ఓ ప్రవేటు పాఠశాల నందు జెన్‌షిటోరియో కరాటే – డూ అసోషియేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బనగానపల్లె పట్టణ మాజీ సర్పంచ్ బి.సి రాజారెడ్డి హాజరై జ్యోతిప్రజ్వలన గావించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతోపాటు క్రీడలు కూడా ఎంతో అవసరమని విద్య ఒక్కటే ముఖ్యం కాదని లోకజ్ఞానం లేని విద్య వ్యర్థమని అన్నారు. ముఖ్యంగా ప్రవేటు పాఠశాలలో నిర్భంధ విద్యతో విద్యార్థులు తీవ్ర మానసిక వొత్తిడికి గురవుతున్నారని విద్యార్థుల కంటే ఎక్కువగా వారి తల్లిదండ్రులు మానసిక వొత్తిడికి ఆందోళనకు గురవుతున్నారని తమ పిల్లలు చదువులో ముందుండాలని కోరుకోవడం తప్పు కాదని అయితే దాని కోసం పిల్లలపై భారం వేయడం సరైన పద్దతి కాదన్నారు. పిల్లలు చదువుతోపాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని వారు అన్నారు. 140కోట్ల జనాభా ఉన్న భారత దేశంలో వొలంపిక్స్ పథకాలు సాధించే క్రీడాకారులు లేకపోవడం విచారకరమన్నారు. దీనినిబట్టి చూస్తే క్రీడలపట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎంత మేరకు సిద్ధం చేస్తున్నాయో అర్థం చేసుకోవచ్చునని తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు సెల్‌ఫోన్‌కు బానిసలుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు. సెల్ ఫోన్ అనేది సాంకేతిక పరిజ్ఞానం తెలుసుకోవడం కోసం ఉపయోగించాలని దానికి వ్యసనపరులుగా మారకూడదన్నారు. అనంతరం బెల్ట్‌గ్రేడింగ్ టెస్ట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికేట్లు అందజేశారు.

బనగానపల్లె గ్రామ పంచాయతీలో

# వేలాలు పూర్తి

**బనగానపల్లెమేజర్,న్యూస్ః** బనగానపల్లె వేలాల పంచాయితీలో గురువారంనాడు ఈ.ఒ.ఆర్డీ సతీష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో దినవారపు మార్కెట్ సంత, నిలపబడిన వాహనాల స్టాంట్, జంతు వధశాలకు సంబంధించిన వేలాలను నిర్వహించారు. ఈ వేలాలలో శ్రీమతి గంగమ్మ దినవారపు మార్కేట్ వేలాన్ని 20లక్షల12వేల రూపాయలకు దక్కించుకోగా, రామగోపాల్ రెడ్డి నిలపబడిన వాహనాల స్టాండ్ వేలాన్ని రూ. 20లక్షలకు , శ్రీమతి లలితమ్మ జంతు వధశాలకు సంబంధించిన వేలాన్ని రూ.2 లక్షల రూపాయలకు దక్కించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ పంచాయితీ అధికారి బాలక్రిష్ణుడు, సర్పంచ్ ఈశ్వరి యల్లమ్మ, జూనియర్ అసిస్టెంట్ ఎం. మద్దిలేటి, ఎన్. సుభాషిని, పంచాయితీ సిబ్బంది పాల్గొన్నారు.



# ప్రజల మధ్య టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

**తెదేపా శ్రేణులకు ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పిలుపు**


మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు

**ఆదోని టౌన్, మేజర్ న్యూస్:** 'నాలుగు దశాబ్దాల కాలంగా టీడీపీ పార్టీని తమ గుండెల్లో పెట్టుకున్న నియోజకవర్గం తెదేపా శ్రేణులు.. శనివారం రోజున, మీరు ఉంటున్న మీ మీ ప్రాంతాలలోనే టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ప్రజల మధ్యన ఘనంగా జరుపుకోవాలి' అని ఆదోని నియోజకవర్గం టిడిపి ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర తెలుగుదేశం పార్టీ పిలుపుమేరకు నాయకులు, కార్యకర్తలు టిడిపి వ్యవస్థాపక అధ్యక్షుడు అన్న ఎన్టీఆర్ సందేశాన్ని, తెలుగుదేశం పార్టీ సిద్ధాంతాలను అలాగే సీఎం చంద్రబాబు సుపరిపాలనను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని మీనాక్షినాయుడు స్పష్టం చేశారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని టిడిపి నాయకులు, కార్యకర్తలు మీ వార్డులు, మీ మీ గ్రామాలలోనే పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించాలని పార్టీ క్యాడర్‌ను టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు కోరారు. 29వ తేదీన ఉదయం 8:30 గంటలకు పట్టణంలోని ఉమాపతినాయుడు ఆఫీస్ దగ్గరకు టిడిపి నాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు తరలి రావాలన్నారు.

# చాగలమర్రి ఎస్ఐగా సురుష్ బాధ్యతలు స్వీకరణ



**చాగలమర్రి, మేజర్ న్యూస్ :** గత 3 నెలలుగా ఖాళీగా ఉన్న చాగలమర్రి ఎస్ఐ స్థానం గురువారం సురేష్ భాద్యతల స్వీరణతో ఏట్టకేలకు భర్తీ అయ్యింది. గతంలో ఎస్ఐగా ఇక్కడ విధులు నిర్వహించిన రమేశ్రెడ్డిని వివిధ అవినీతి ఆరోపణలతో జిల్లా పోలీసు ఉన్నత అధికారులు చిత్తూరు జిల్లాకు బదిలి చేయడంతో ఈ స్థానం గత 3 నెలల నుండి ఖాళీగా ఉంది. అయితే ఈ ఎస్ఐ స్థానాన్ని భర్తీ చేయడానికి పలువురు ఎస్ఐలను ఇక్కడికి బదిలి చేసినా అధికార పార్టి నాయకుల ఒత్తిడితో ఇక్కడికి రావటానికి ఏవ్వరు కూడా సుముఖత చూపక పోవడంతో ఈ ఖాళీ ఖాళీగానే మిగిలిపోయింది. అయితే ఏట్టకేలకు నంద్యాల నుండి బదిలీపై వచ్చి సురేష్ చాగలమర్రి ఎస్ఐగా గురువారం ఉద్యోగ భాధ్యలు స్వీకరించటం విశేషంగా మారింది. ఈయన గతంలో 2017లో చాగలమర్రి పోలీసు స్టేషన్లో పి.ఎస్ఐగా భాద్యతలు నిర్వహించిన అనుభవం ఉంది. ఆయన భాద్యతలు స్వీకరించిన అనంతరం ఆళ్ళగడ్డ డిఎస్పి ప్రమోద్, రూరల్ సిఐ మురళిధర్రెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు.

# మున్సిపల్ ఒప్పంద కార్మికులు .. ప్రైవేట్ సేవలు

**నంద్యాల, మేజర్‌న్యూస్ బ్యూరో :** నంద్యాల జిల్లా కేంద్రంలో నంద్యాల మున్సిపల్ ఒప్పంద కార్మికులు ప్రైవేట్ సేవలు అందిస్తున్నారు. మున్సిపాలిటిలోని కమీషనర్ , మున్సిపల్ ఇంజనీర్, అసిస్టెంట్ కమిషనర్, చైర్ పర్సన్లు వినియోగిస్తున్న ప్రైవేట్ వాహనాలకు ఒక ప్రభుత్వ ఉద్యోగితోపాటు ముగ్గురు ఒప్పంద కార్మికులు డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. అధికారులు తిరిగే వాహనాలు ఒక్కటయితే మరొక వాహనాలకు బిల్లులను చెల్లిస్తున్నారు. అద్దె వాహనాలకు మున్సిపాలిటి ఇంధనాన్ని వినియోగిస్తున్నారు. విలాసవంతానికి అలవాటు పడిన ముఖ్య అధికారులు, ప్రజా ప్రతినిధి ఎల్లో బోర్డు అద్దె వాహనాలను వినియోగించకుండా వైట్ బోర్డు యజమాని వాహనాల్లో తిరుగుతున్నారు. అత్త సొమ్ము అల్లుడు దానం అన్న చందంగా ప్రైవేట్ అద్దె వాహనాలకు మున్సిపల్ ఇంధనంతోపాటు ప్రభుత్వ, ఒప్పంద కార్మికుల సేవలను పొందుతూ ప్రభుత్వ ఖజానాలకు భారీగా గండి పెడుతున్నారు. ప్రభుత్వ ఖజానాకు గండి పడుతున్న నగదును తిలాపాపం తలా పిడికెడు పంచుకుంటున్న వైనంపై మేజర్‌న్యూస్ అందిస్తున్న కథనం ఇది.

ప్రభుత్వము కీలకమైన ప్రభుత్వ శాఖల్లో కీలక అధికారులకు వాహన వినియోగ సౌకర్యాన్ని కల్పిస్తోంది. ముఖ్య అధికారులు ప్రైవేట్ వాహనాలను వినియోగించుకుంటే ప్రతి నెల రూ. 35 వేలు ప్రభుత్వం చెల్లిస్తుంది. ఎల్లో బోర్డు వాహనాలను మాత్రమే తప్పని సరిగా వినియోగించాలి. ప్రైవేట్ వాహన యజమానులు ఆ వాహనానికి ఒక డ్రైవర్‌తోపాటు ప్రతి నెల 2500 కిలో మీటర్ల వినియోగానికి ఇంధనాన్ని సమకూర్చాల్సి ఉంటుంది. నంద్యాల మున్సిపాలిటిలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్‌పర్సన్, మున్సిపల్ ఇంజనీర్‌కు మాత్రమే అద్దె వాహనాలను వినియోగించే సౌకర్యం ఉంటుంది. నంద్యాల మున్సిపల్ కమిషనర్ నిరంజన్‌రెడ్డి ఎపి 39 ఎల్‌డబ్ల్యూ 3778 ఇన్నోవా వాహనాన్ని వినియోగిస్తున్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్ని సా ఎపి 02 సిబి 7338, మున్సిపల్ ఇంజనీర్ గుర్రప్ప యాదవ్ ఎపి 21 సిఇ9317 యజమాని వాహనాలను వినియోగిస్తున్నారు. కమిషనర్ వాహనానికి మున్సిపల్ ఉద్యోగి సందీప్, మున్సిపల్ ఇంజనీర్ వాహనానికి, మున్సిపల్ చైర్ పర్సన్ వాహనానికి, అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ వాహనాలకు ఒప్పంద కార్మికులు శ్రీను, రషీద్ , ప్రభాకర్‌లు డ్రైవర్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం చెల్లించే ప్రతి నెల బిల్లులను ఎల్లో బోర్డు కలిగిన వాహనాలకు చెల్లిస్తున్నారు. మున్సిపల్ కమిషనర్ ఎపి 39యుడబ్ల్యూ 0225, చైర్‌పర్సన్ ఎపి 39 యుకె 0130, మున్సిపల్ ఇంజనీర్ ఎపి 21 టివై 1219 ఎల్లో బోర్డు వాహనాలను వినియోగిస్తున్నట్లుగా బిల్లులను ఆయా యజమానులైన ఆర్ శ్రీనివాసులు, పెద్ద పుల్లయ్య, వెంకట నాగిరెడ్డిలకు చెల్లిస్తున్నారు. ప్రస్తుత్తం కమిషనర్, చైర్ పర్సన్లు ఇన్నోవా వాహనాలను వినియోగిస్తుండగా బిల్లులను మాత్రం అర్బన్ క్రూజర్, మారుతి డిజైర్, మున్సిపల్ ఇంజనీర్ మారుతి డిజైర్‌ను వినియోగిస్తుండగా ఇన్నోవా వాహనాలను వినియోగిస్తున్నట్లుగా రికార్డులను చేసి బిల్లులను ఆయా యజమానులకు చెల్లిస్తున్నారు. ముఖ్య అధికారులు వినియోగించే వాహనాలకు ఇంధనాన్ని నంద్యాల మున్సిపాలిటి వాహనాల కోసం వినియోగించే ఇంధనాన్ని మున్సిపల్ వాహనాల నెంబర్లకు వేసి వినియోగిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అద్దె వాహనాల యజమానులకు ఇంధనంతోపాటు డ్రైవర్ వినియోగంలో మిగిలే నగదును తలా ఇంత పంచుకుంటున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వం కల్పించిన ఎల్లో బోర్డు వాహనాల స్థానంలో వైట్ బోర్డు కలిగిన వాహనాలను వినియోగించడం వల్ల ప్రభుత్వ ఖజానాకు వివిధ రూపాల్లో గండి పడుతుంది. యజమాని వాహనాలకు లైఫ్ ట్యాక్స్ ఉంటుంది. అద్దె వాహనాలకు ఐదు సీట్ల కేపాసిటి కలిగిన వాహనాలకు ప్రతి మూడు నెలలకు ఏడు సీట్ల కేపాసిటి కలిగిన వాహనాలకు లైఫ్ ట్యాక్స్‌ను చెల్లించాల్సి ఉంటుంది. రికార్డుల్లో వినియోగిస్తున్నట్లు నమోదు చేస్తున్న ఎల్లో బోర్డు వాహనాలను ఆయా యజమానులు అద్దెలకు తిప్పుకుంటున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. కమిషనర్, ఎంఇలు ఏడు సీట్ల కేపాసిటి కలిగిన వాహనాలను వినియోగిస్తుండగా చైర్ పర్సన్ ఐదు సీట్ల కేపాసిటి కలిగిన వాహనాలను వినియోగిస్తున్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నారు. రాష్ట్ర రోడ్డు రవాణా శాఖకు ఐదు సీట్ల కేపాసిటి కలిగిన వాహనాలకు ఎల్లో బోర్డు ఉన్న లైఫ్ టైమ్ ట్యాక్స్‌ను, ఏడు సీట్ల కేపాసిటి కలిగిన వాహనాలకు ప్రతి మూడు నెలలకు ట్యాక్స్ చెల్లించాలి. ఆ రూపంలో సైతం ప్రభుత్వ ఖజానాకు గండి పడుతోంది. విలాసవంతానికి అలవాటు పడిన కీలక అధికారులు హుందా, హోదా కోసం ఖరీదైన యజమానుల వాహనాలను వినియోగానికి అలవాటు ఆ వాహనాలను వినియోగిస్తూ తక్కువ ఖరీదు కలిగిన వాహనాలను వినియోగిస్తున్నట్లు యజమానులకు బిల్లులను చెల్లింపులు జరుపుతున్నారు. ఇకపోతే అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాసుకు వాహన సౌకర్యం లేకపోవడంతో సొంత వాహనాన్ని వినియోగిస్తూ ఒప్పంద కార్మికుడు ప్రభాకర్ సేవలను డ్రైవర్ రూపంలో వినియోగించుకుంటుండటం కొసమెరుపు.

# కందులు, శనగల కొనుగోలుకు రిజిస్ట్రేషన్‌లు చేసుకోండి

**– మండల వ్యవసాయ అధికారి ప్రమీళ**

**దొర్నిపాడుమేజర్,న్యూస్:** కందులు, శనగలు, పెసలు, మినుములు కనీస మద్దతు ధరతో రైతుల నుండి నేరుగా కొనుగోలు చేయడానికి మార్క్‌ఫెడ్ కొనుగోలు కేంద్రాలు తెరవబడ్డాయని మండల వ్యవసాయ అధికారి వి. ప్రమీళ రైతులకు సూచించారు. ఈ సందర్భంగా ఆమె గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కందులకు క్వింటాల్ రూ. 7,550/– శనగలకు క్వింటా రూ. 5650/–, పెసలు క్వింటాకు రూ. 8682/–, మినుములు క్వింటానికి రూ. 7400/– కనీస మద్దతు ధరతో రైతుల నుండి కొనుగోలు చేయడానికి ప్రభుత్వం మార్కెట్ ఫెడ్ అవకాశం కల్పించిందని ప్రతి రైతు మీ దగ్గర్లో ఉన్న రైతు సేవా కేంద్రం నందు విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ప్రమీళ, వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రసవాలు సిజేరియన్ కంటే సురక్షితమైనవి


మాట్లాడుతున్న డాక్టర్ సుజాత

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రసవాలు సిజేరియన్ కంటే సురక్షితమైనవని గైనకాలజిస్ట్ డా.రాధిక జ్యోతి, డాక్టర్ సుజాత లు అన్నారు. పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో గురువారం సాధారణ ప్రసవాల ప్రాముఖ్యతపై అవగాహన ర్యాలీ నిర్వహించి సాధారణ పసవాల ప్రాముఖ్యతను వివరించే పోస్టర్లను ప్రదర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రసవాలు సిజేరియన్ కంటే సురక్షితమైనవన్నారు. ప్రసవించిన తల్లి కోలుకోవడం వేగంగా ఉంటుందని తల్లిపాలు ఇవ్వడం ద్వారా ప్రారంభించవచ్చన్నారు. ఈ అవగాహన సమావేశంలో హెడ్నర్స్‌గీతాకుమారి,స్టాఫ్‌నర్సులు,యూపిహెచ్‌సి, ఆశావర్కర్లు, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# ఆచారి కాలనీలో క్షుద్ర పూజల కలకలం..

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని విశ్వరూప కాలనీ రెండో వీధిలో నివసిస్తున్న ఉమాదేవి అనే మహిళ గృహం వద్ద గురువారం ఎర్ర నీళ్లు అక్షింతలు కలిపి కొందరు వ్యక్తులు క్షుద్ర పూజలు చేసినట్లు కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేశారు. బాధిత మహిళ ఉమాదేవి మీడియాతో మాట్లాడుతూ తమ ఇంటి వద్ద గత రెండు రోజుల క్రితం ఇదే మాదిరిగా పూజలు చేసి వెళ్ళారని..మళ్లీ ఈరోజు కూడా గుర్తుతెలియని వ్యక్తులు పూజలు చేయడంతో తాము కుటుంబ సభ్యులతో సహా ఆందోళన చెందుతున్నట్లు తెలిపారు. తమ ఇంటిలో ఇద్దరు కోడళ్ళు గర్భవతులు కావడంతో గిట్టని వ్యక్తులు ఎందుకు ఇలా చేస్తున్నారో తమకు అర్థం కావడం లేదని బాధిత మహిళ ఉమాదేవి ఆందోళన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ అధికారులు క్షుద్ర పూజలు చేస్తున్న వ్యక్తులను పసిగట్టి తమకు న్యాయం చేయాలని ఉమాదేవి కోరారు.

# కృష్ణగిరి కో..ఆప్షన్ సభ్యుడి ఎన్నిక ప్రశాంతం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** కృష్ణగిరి మండల కో..ఆప్షన్ సభ్యుడి ఎన్నిక ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగింది. కో ఆప్షన్ సభ్యుడిగా వైసీపీ నాయకులు కృష్ణగిరి గ్రామ నివాసి షేక్.చిన్నశాలు నామినేషన్ సమర్పించారు. నామినేషన్ ఒక్కరే సమర్పించడంతో షేక్.చిన్న శాలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సెట్కూరు సిఈఓ వేణు గోపాల్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ జి.మోహన్‌కుమార్ పాల్గొన్నారు. కృష్ణగిరి ఎంపిపి డాక్టర్ కంగాటి వెంకట రామిరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యాక్షులు సుశీల ఇంకా మరో తొమ్మిది మంది వైసీపీ సభ్యులు పాల్గొని సమ్మతించారు. పత్తికొండ సిఐ జయన్న ,కృష్ణగిరి ఎస్సై కె.మల్లికార్జున మరో ముప్పై మంది పోలీస్ బలగాలతో బందోబస్తు నిర్వహించారు.

# గంజహాల్లిలో ఇసుక ట్రాక్టర్ సీజ్

**గోనెగండ్ల, మేజర్ న్యూస్ :** గోనెగండ్ల మండల పరిధిలోని గంజహాల్లి గ్రామ సమీపంలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను గురువారం సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు సీఐ విజయభాస్కర్ తెలి పారు. గంజహాల్లి దగ్గర ఉన్న హంద్రీనది నుంచి అధికారుల అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం అందడంతో హంద్రీనదిలో కాపుకాచి అక్రమ గంగా తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టు కోని సీజ్ చేయడమే గాక ట్రాక్టర్ యజమాని షేక్షావలి పై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు. వారం రోజులలో గంజహాల్లి, తిప్పనూరు, గ్రామాల దగ్గర ఉన్న హంద్రీనదిలో అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారు. ఈ సందర్భంగా సీఐ విజయభాస్కర్ మాట్లాడుతూ అధికారుల అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గోనెగండ్ల మండలంలో ప్రభుత్వం గుర్తించిన ఇసుక రీచ్ లేదని ఈ ప్రాంతంలో ఉన్న వారు ఇసుక కావాలంటే కోసిగి మండలం గుడికంబాల నుంచి అధికారుల అనుమతితో తీసుకోవాచ్చునని అన్నారు. అంతేగాని హెచ్ కైరవాడి, గంజహాల్లి, తిప్పనూరు, వేముగోడు, పుట్ట పాశం. గ్రామాల దగ్గర ఉన్న హంద్రీనదిలో అనుమతి పత్రాలు లేకుండా ఇసుకను తరలించేందుకు ప్రయత్నిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. గత వారం రోజుల క్రితం గంజహాల్లి హంద్రీనది దగ్గర అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ను సీజ్ చేశామని తెలిపారు. మండలంలోని హంద్రీనది గ్రామాలలో ఇసుక ఉన్న ప్రాంతాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని అందుకు గాను టీమ్లు కూడా ఏర్పాటు చేసినట్లు సీఐ తెలిపారు.

# బెల్ట్ షాపులపై దాడులు.. 24 మంది బైండోవర్



**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** మహానంది మండలంలోని గోపవరం గ్రామంలో బెల్ట్ షాప్‌ల పై దాడులు నిర్వహించి 13 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నామని నంద్యాల ఎక్సైజ్ సిఐ కృష్ణమూర్తి గురువారం పేర్కొన్నారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశామన్నారు. దీంతో పాటు నవోదయ రెండులో భాగంగా పాణ్యం మండలానికి చెందిన నాటు సారా విక్రయించే పాత ముద్దాయిలు 24 మందిని బైండోవర్ చేసి పాణ్యం తహశీల్దార్ ముందు హాజరు పరిచామన్నారు. నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ రవికుమార్ ఆదేశాల మేరకు దాడులు నిర్వహించడం జరిగిందన్నారు. నాటు సారా అమ్మకం, తయారీ, గంజాయి క్రయవిక్రయాలు తదితర వాటికి సంబంధించి సమాచారం అందజేస్తే దాడులు నిర్వహిస్తామన్నారు. సమాచారం అందజేసిన వారి పేర్లు గోప్యంగా ఉంచుతామన్నారు. 4 మద్యం షాపులను తనిఖీ చేసి వాటి నుండి నమూనాలు సేకరించమని ఎక్సైజ్ సిఐ కృష్ణమూర్తి తెలిపారు.

సూర్య



# ప్రతి ఆర్యవైశ్యుడు సంతోషంగా ఉగాది జరుపుకోవాలి

## – 350 కుటుంబాలకు రూ. 3 లక్షల విలువైన ఉగాది కిట్లు పంపిణీ



కిట్లను పంపిణీ చేస్తున్న నంద్యాల జిల్లా ఆర్య వైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు భవనాసి నాగ మహేష్, ప్రముఖ ఆర్య వైశ్యుడు భవనాసి శ్రీనివాస



కిట్లను పంపిణీ చేస్తున్న నంద్యాల జిల్లా మహిళా ఆర్య వైశ్య సంఘం మహిళలు

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలోని ప్రతి ఆర్యవైశ్యుడు ఉగాది పండుగను సంతోషంగా జరుపుకోవాలని నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం ప్రథమ అధ్యక్షుడు భవనాశి నాగ మహేష్ అన్నారు. గురువారం నంద్యాల వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి శాలలో ఉగాది పండుగను పురస్కరించుకొని భవనాశి వెంకటసుబ్బయ్యశెట్టి, వెంకమ్మ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో కాశీ అన్నపూర్ణ సత్ర సముదాయాల అధ్యక్షులు, ప్రముఖ ఆర్యవైశ్యుడు భవనాశి శ్రీనివాస, జిల్లా కార్యదర్శి కాల్వ విజయ శేఖర్‌లతో కలసి పేద ఆర్యవైశ్య కుటుంబాలకు ఉగాది కిట్లను పంపిణీ చేశారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు భవనాశి నాగమహేష్ చేతుల మీదుగా సుమారు 350 కుటుంబాలకు రూ.3 లక్షల విలువ గల నిత్యావసర సరుకులు ఉన్న ఉగాది కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మహేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎప్పుడు లేని విధంగా వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఉగాది పండుగను ప్రతి పేద ఆర్యవైశ్యులకు పంపిణీ చేశామన్నారు. రాబోయే రోజుల్లో పేద ఆర్యవైశ్య విద్యార్థులకు వేసవిలో కంప్యూటర్ శిక్షణ ఇప్పించనున్నట్లు తెలిపారు. కోశాధికారి మామిళ్ళ నాగరాజు, అమ్మవారి శాల ఉపాధ్యక్షులు మిర్యాల రాంప్రసాద్, కార్యదర్శులు బైసాని రామశేషు, కృష్ణ రావు, త్రివిక్రమ్, వివిధ వైశ్య సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఎస్సీ,ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం చేయండి




విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ జాతులు, అణగారిన వర్గాల ప్రజలపై దాడులు, అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం, పరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌తో పాటు జిల్లా అడిషనల్ ఎస్పీ యుగంధర్‌బాబు, డీఆర్వో రామునాయక్, సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, కమిటీ సభ్యులు బాల నాగన్న, నాగరాజు, కాశన్న, దేవదానం, రవికాంత్‌బాబు, రమేష్‌నాయక్, వెంకటేశ్, నాగనవీన్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచారానికి గురైన బాధితులకు సత్వర న్యాయం అందించడంతో పాటు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈసంవత్సరం జనవరి నుంచి ఇప్పటి వరకు 18కేసులు నమోదయ్యాయని కమిటీ సభ్యులు, అధికారులు కేసుల వివరాలను అధ్యయనం చేయాలన్నారు. 2022 ఏప్రిల్ 4వ తేదీ నుంచి డిసెంబర్ 2024 వరకు 272కేసులు ఎఫ్ఐఆర్ నమోదు కాగా 440 మంది బాధితులకు సంబంధించి రూ.5.82కోట్లు పంపిణీ చేశామని జాయింట్ కలెక్టర్ తె లిపారు. జనవరి 2025 నుంచి మార్చి 20వ తేదీ వరకు 27కేసులు నమోదు కాగా 59మంది బాధితులకు రూ.10లక్షల 61వేలు పంపిణీ చేశామన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో ఎస్సీ ఎస్టీ బ్యాక్‌లాగ్ పోస్టుల వివరాలను తెప్పించుకోవాలని సాంఘిక సంక్షేమశాఖ అధికారిని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని వివరించారు. జిల్లా ఏఎస్పీ యుగంధర్‌బాబు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసులను దాదాపుగా క్లియర్ చేశామన్నారు. ఎస్సీ, ఎస్టీ అత్యాచార బాధితులు, ఇందుకు సంబంధించిన సాక్షులను కమిటీ సభ్యులు పర్యవేక్షిస్తూ నిజమైన కక్షిదారులకు శిక్షపడేలా చర్యలు తీసుకోవాలన్నారు. సఫాయి కర్మచారులు జీతభత్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసకుఉంటామని జిల్లా జాయింట్ కలెక్టర్ తెలిపారు

# ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే కోట్ల, డిఎఫ్ఓ అధికారిణీ, నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేసిన నగరవనానికి ద్రోణాచార్య నగరవనం అనే నామకరణం చేసి, అనంతరం ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాశ్‌రెడ్డి చేతుల మీదుగా మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ నగరవనాన్ని సుందరంగా అభివృద్ధి చేయడంలో భాగంగా వాకింగ్ ట్రాక్, హిల్ ట్రెకింగ్ మార్గం, జింకల పార్కు, యోగా సెంటర్, సైక్లింగ్ ట్రాక్, మినీ జూపార్కు, జిమ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా నగరవనానికి అవసరమైన నీటి సౌకర్యం కోసం ఎమ్మెల్యే సొంత నిధులతో బోరు వేసే బాద్యతను తీసుకుంటామని హామిచ్చారు. నగరవనం పూర్తి అయిన తరువాత ప్రజలకు ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని ప్రోత్సహించే ప్రధాన కేంద్రంగా మారనుందని, శుభ్రమైన వాతావరణం, ప్రకృతిలో అనుసంధానం, విహారయాత్రలకు అనుకూలమైన పథాలు, యోగా, వ్యాయామ ప్రదేశాలు అందించడంతో పాటు, జీవన ప్రమాణాలను మెరుగుపరిచే అవకాశాలు కలుజేస్తుందన్నారు. రాబోయే రోజుల్లో ద్రోణాచార్య నగరవనం ఒక ఆహ్లాదకరమైన జీవనశైలికి దారితీసే ప్రాముఖ్యత కలిగిన ప్రదేశంగా మారుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డిఎఫ్ఓ నాగమహేశ్వరీ, సబ్ డిఎఫ్ఓ సూర్యచంద్రరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పర్యావరణ ప్రేమికులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

# నాటుసారా అమ్మకాలపై విస్తృతస్థాయి దాడులు

**బనగానపల్లెరూరల్,న్యూస్ః** నాటుసారా అమ్మకాలపై జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ ఎస్. రవికుమార్ మరియు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిండెంట్ రాముడు ఆదేశాల మేరకు బనగానపల్లె ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ వర్ధనాదేవి , ఎస్.ఐ కమలాకర్ వారి సిబ్బంది మరియు నంద్యాల ఈ.ఎస్ టాస్క్‌ఫోర్స్ ఇన్స్పెక్టర్ లక్ష్మన్‌దాస్ , ఇన్స్పెక్టర్ రమేష్‌లు గురువారంనాడు కొలిమిగుండ్ల, బనగానపల్లె మండలాల్లో నాటుసారా అమ్మకాలపై విస్తృతస్థాయి దాడులు చేశారు. ఈ దాడుల్లో కొలిమిగుండ్ల మండలం చింతలాయపల్లెకు చెందిన శ్రీరాముడు నుండి 40లీటర్ల నాటుసారా ఒక బైకును సీజ్ చేసి రిమాండ్‌కు తరలించారు. అవుకు మండలం కొండమనాయునిపల్లెకు చెందిన హనుమంత్ నాయక్‌ను కూడా కేసులో ముద్దాయిగా చేర్చారు. మరియు కొలిమిగుండ్ల గ్రామం నందు చీకటి ఉషా కుమార్ నుండి 30లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేయడం జరిగింది. బనగానపల్లె మండలం ఇల్లూరు కొత్తపేటకు చెందిన వెంకటలక్ష్మమ్మ నుండి 10లీటర్ల నాటుసారాను స్వాధీనం పర్చుకొని రిమాండ్‌కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాటుసారా వండినా అమ్మినా, రవాణా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని నంద్యాల జిల్లా ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ అధికారి రవికుమార్‌కు 8008828467 సమాచారం ఇవ్వవచ్చునని బనగానపల్లె నందు 944090 2589 నెంబరుకు కూడా సమాచారం ఇవ్వవచ్చునని వారు తెలిపారు. ఈ దాడుల్లో హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మినారాయణ , శ్రీనివాస్‌లు, కానిస్టేబుల్ ఓబులేసు, శేషి రెడ్డి, పాములేటి, రవి పాల్గొన్నారు.



సీజ్ చేసిన బైకు, సారాతో ఎక్సైజ్ అధికారులు

# మహానందీశ్వరుని హుండీ ఆదాయం రూ.39.23 లక్షలు



హుండీ లెక్కిస్తున్న దృశ్యం

మహానంది, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన మహానందిలో ఉభయ దేవాలయములలోని హుండీల ద్వారా భక్తులు సమర్పించిన కానుకలను ఈఓ నల్లకాల్వ శ్రీనివాస్ రెడ్డి పర్యవేక్షణలో లెక్కింపు కార్యక్రమంను నిర్వహించారు. గురువారం అభిషేక మండపంలో నిర్వహించిన ఈ లెక్కింపులో ఆలయాల్లోని హుండీల ద్వారా రూ.38,71,856లు రాగా అన్నప్రసాదం హుండీ ద్వారా రూ.31,134లు, గోసంరక్షణ హుండీ ద్వారా రూ.20,415లు మొత్తం కలిపి రూ.39,23,405లు లభించినట్లు ఈఓ తెలిపారు. ఈ మొత్తం 35 రోజుల్లో సమకూరిందన్నారు. అలాగే 87 గ్రా. 200 మి.గ్రా బంగారం, 475 గ్రా. వెండి వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ ఎండోమెంట్ ఇన్స్పెక్టర్ హరిశ్చంద్రా రెడ్డి, ఏఈఓ మధు, పర్యవేక్షకులు శశిధర్ రెడ్డి, సిబ్బంది, బాలాజీ సేవా సమితి, తిరుమల బాలాజీ సేవా సమితి సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# జామియా మసీదులో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మంత్రి టీజీ .భరత్



**కర్నూలు, మేజర్ న్యూస్ ప్రతినిధి :** కర్నూలు నగరంలోని గడియారం ఆస్పత్రి సమీపంలో ఉన్న జామియా మసీదులో రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్ ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆయన ముస్లిం సోదరులతో కలిసి మసీదుకు వెళ్లారు. రోజా ఉపవాస దీక్షలు చేస్తున్న ముస్లిం సోదరులకు పండ్లు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు. అనంతరం నిర్వహించిన ప్రార్థనలో ఆయన పాల్గొన్నారు. రంజాన్ నెల ముస్లింలకు ఎంతో పవిత్రమైనదన్నారు. ముస్లిం సోదర సోదరీమణులు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుం టున్నట్లు మంత్రి చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం గడ్డ వీధిలో టిడిపి నాయకులు ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో మంత్రి పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కాలనీలో ఎమ్మెల్యే పర్యటన

**పత్తికొండ, మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యలను పరిష్కరించడం కోసమే కాలనీలో పర్యటన చేస్తున్నట్లు ఎమ్మెల్యే కె.ఈ శ్యాంబాబు పేర్కొన్నారు. గురువారం స్థానిక పట్టణంలో పలు కాలనీలోప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ప్రధానంగా తాగునీరు, రహదారుల అస్తవ్యస్తం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ సరఫరాల అంతరాయం లాంటి అంశాలను ప్రధానంగా ఎమ్మెల్యే ముందుకు తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎమ్మెల్యే మాట్లాడుతూ, స్వచ్ఛ పత్తికొండను ఏర్పాటు చేసేందుకు పత్తికొండ పట్టణంలోని ప్రజలందరూ సహకరించాలన్నారు. అనంతరం ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఈఓ నరసింహులు, సిబ్బంది టీడీపీ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

